నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం
మార్కాపురం
బాపట్ల

మంగళవారం | 17 ఫిబ్రవరి 2026 | పేజీలు 8




# రథోత్సవం మురిసిన భక్తజనం

- అంగరంగ వైభవంగా నిర్మమహేశ్వరస్వామి రథోత్సవం
- రథంపై పురవీధుల్లో విహరించిన ఆదిదంపతులు
- శివనామస్మరణతో మార్మోగిన పొదిలి పట్టణం
- డిఎస్పీ ఆధ్వర్యంలో సిఐ పర్యవేక్షణలో భారీ బందోబస్తు



8 లో...

## బిల్ గేట్స్‌కు ఘన స్వాగతం పలికిన జిల్లా మంత్రులు

సూర్యప్రతినిధి, ఒంగోలు

ప్రఖ్యాత పారిశ్రామికవేత్త, మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ అమరావతి పర్యటనలో భాగంగా రాష్ట్ర సచివాలయానికి చేరుకున్న సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయనకు ఆత్మీయ స్వాగతం పలికి, రాష్ట్ర మంత్రివర్గ సభ్యులను పరిచయం చేశారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లాకు చెందిన మంత్రులు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి బిల్ గేట్స్‌కు ప్రత్యేకంగా స్వాగతం పలికారు. రాష్ట్ర అభివృద్ధి దిశగా ఆయన పర్యటన ఉపయోగపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. సాంకేతిక, విద్య, ఆరోగ్య రంగాల్లో భాగస్వామ్యం వంటి అంశాలపై చర్చలు జరిపారు. బిల్ గేట్స్ అమరావతి పర్యటన రాష్ట్రానికి మరింత గుర్తింపు తీసుకువస్తుందని మంత్రులు పేర్కొన్నారు.







ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో ఆంధ్రప్రదేశ్ ఐటి శాఖా మంత్రి నారా లోకేష్‌ను సోమవారం మర్యాదపూర్వకంగా కలిసిన ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి

# అందరి సహకారంతో విజయవంతం

- ప్రకాశం జిల్లా చరిత్రలో నిలిచేలా 'పాకల బీచ్ ఫెస్టివల్'
- 2.50 లక్షల మంది తరలివచ్చిన ప్రజలు, భక్తులు
- జిల్లా ప్రజాప్రతినిధుల ఐక్యతకు నిదర్శనం అద్భుత ఏర్పాట్లు
- సహకరించిన జిల్లా ప్రజాప్రతినిధులు, కలెక్టర్, ఎస్పీ, అధికార యంత్రాంగానికి ప్రత్యేక ధన్యవాదాలు
- మీడియాతో మంత్రి డాక్టర్ స్వామి, మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య
- కలెక్టర్ రాజాబాబును మర్యాదపూర్వకంగా కలిసిన దామచర్ల సత్య, ఉగ్ర





ఒంగోలు, మేజర్‌న్యూస్ : అందరి సహకారంతోనే పాకల 'బీచ్ ఫెస్టివల్' విజయవంత మైందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా రెండు రోజుల పాటు పాకల తీరంలో బీచ్ ఫెస్టివల్‌ను విజయ వంతంగా నిర్వహించు కోవడం మరిచిపోలేని ఘట్టమని ఆనందాన్ని వ్యక్తం చేశారు. బీచ్ ఫెస్టివల్ విజయ వంతం కావడానికి సహకరించిన జిల్లా ప్రజాప్రతినిధులు, జిల్లా

మిగతా 6లో



## హార్టికల్చర్ హబ్‌గా మార్కాపురం జిల్లా

- త్వరలో కనిగిరికి రైలు నడిపేలా చర్యలు
- 24న వెలిగొండ ప్రాజెక్టును సందర్శించనున్న సీఎం చంద్రబాబు
- మార్కాపురం జిల్లా అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి: ఎమ్మెల్యే ఉగ్ర

వివరాలు 8లో

## నగరంలో శరవేగంగా అభివృద్ధి పనులు

### విఐపి రోడ్డులో సిసి డ్రైన్‌కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. సోమవారం నగరంలోని 35వ డివిజన్ పరిధిలోని విఐపి రోడ్డులో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.40 లక్షలతో నూతనంగా నిర్మించ తలపెట్టిన సిమెంట్ కాలువ నిర్మాణానికి ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ షేక్ రియాజ్, నగర మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ కే. వెంకటేశ్వరరావు, డిప్యూటీ మేయర్ వేమూరి బుజ్జి, స్థానిక కార్పొరేటర్ శాండిల్య, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.




## కందుకూరు అభివృద్ధికి సహకరించండి

### నియోజకవర్గంలో ఖాళీగా ఉన్న తహసీల్దార్లు, వివిధ పోస్టులను భర్తీ చేయాలి

### జిల్లా కలెక్టర్ పి.రాజాబాబును కోరిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : కందుకూరు నియోజకవర్గంలో ఖాళీగా ఉన్న అధికారుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబును కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కోరారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కందుకూరు నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు విషయాలు కలెక్టర్‌తో మాట్లాడారు. ప్రధానంగా నియోజకవర్గంలో ఖాళీగా ఉన్న తహశీల్దార్ల పోస్టులతో పాటు వివిధ రకాల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. కందుకూరు అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందించాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.



సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల

# ప్రజల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర బడ్జెట్: ఎమ్మెల్యే ఆనందబాబు

వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 ఆర్థిక సంవత్సర బడ్జెట్ రాష్ట్ర అభివృద్ధి,సంక్షేమం,భవిష్యత్ దృష్టి తో రూపొందించిన ఈ బడ్జెట్ ప్రజల ఆశయాలు,ఆకాంక్షలకు అనుగుణంగా ఉన్నదని మాజీ మంత్రి వేమూరు శాసనసభ్యులు నక్క ఆనందబాబు అన్నారు.సోమవారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా రూ.3,32,205 కోట్ల భారీ బడ్జెట్ ప్రవేశపెట్టడం రాష్ట్ర చరిత్రలో ఒక కీలక ఘట్టమన్నారు.రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం



చేస్తూ, మూలధన వ్యయంగా రూ.53,915 కోట్లు కేటాయించడం అభినందనీయమని తెలిపారు. వ్యవసాయ మరియు అనుబంధ రంగాలకు రూ13,598 కోట్లు కేటాయించడం ద్వారా రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం అవుతుందని ఎమ్మెల్యే తెలిపారు.గత ఏడాది ధరల స్థిరీకరణ నిధి ద్వారా రైతులకు మద్దతు ఇవ్వగా,ఈ ఏడాది కూడా అదనపు నిధులు కేటాయించడం హర్షణీయమని చెప్పారు.సంక్షేమ రంగానికి గత ఏడాదికంటే గణనీయంగా పెంపుతో రూ.53,190 కోట్లు కేటాయించడం ద్వారా ప్రభుత్వం బలహీన వర్గాల పట్ల ఉన్న నిబద్ధతను చాటిందన్నారు. విద్యా రంగానికి రూ.32,308 కోట్లు, వైద్య రంగానికి రూ.19,306 కోట్లు కేటాయించడం రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుందని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. పంచాయతీ రాజ్ శాఖకు రూ.22,942 కోట్లు, పురపాలక శాఖకు రూ.14,538 కోట్లు కేటాయించడం ద్వారా గ్రామీణ, పట్టణాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చిందన్నారు.



## ఘనంగా శివపార్వతుల కల్యాణోత్సవం

కారంచేడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కారంచేడు గ్రామంలోని పెద్ద బజారు శివాలయం నందు సోమవారం వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య శివపార్వతుల కళ్యాణోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. శివపార్వతుల కళ్యాణోత్సవాన్ని వీక్షించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ అర్చక స్వామి కారంచేటి వీరాంజనేయ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని చూడటం వల్ల కష్టాలు తొలగి సుఖ సంతోషాలు కలుగుతాయని కళ్యాణ మహోత్సవ ఒక్క విశిష్టతను భక్తులకు వివరించి తీర్థప్రసాదాలు అందించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.



## పిజిఆర్‌ఎస్ రెవెన్యూ క్లినిక్‌లో ఒక అర్జీ

కారంచేడు, మేజర్‌న్యూస్: దీర్ఘకాలిక భూ సమస్యలను సత్వరమే పరిష్కరించడానికి ప్రభుత్వం పిజిఆర్ఎస్ రెవిన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహిస్తుందని కారంచేడు మండల తహసిల్దార్ నాగరాజు అన్నారు. సోమవారం తహసిల్దార్ కార్యాలయం నందు పిజిఆర్ఎస్ రెవిన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈరోజు పిజిఆర్ఎస్ రెవిన్యూ క్లినిక్ నందు పట్టాదారు పాస్ పుస్తకం కోసం ఒక అర్జీ వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో నేతాజీ ఏపీఎం మోహన్ రావు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## సాయిబాబా మందిరం 18వ వార్షికోత్సవం



కారంచేడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కారంచేడు గ్రామంలోని సాయి నగర్ నందు గల సాయిబాబా మందిరం 18వ వార్షికోత్సవం సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం బాబాకు క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాబాను దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. ఈ సందర్భంగా భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు భక్తులు పెద్ద ఎత్తున అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ అర్చక స్వామి కారంచేటి సురేష్ భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.



## నేడు నులిపురుగు నివారణ మాత్రలు పంపిణీ

పర్చూరు. మేజర్‌న్యూస్: మండలం లోని అంగన్వాడీ కేంద్రాలు మండల పరిషత్ పాఠశాలలు హై స్కూల్ జూనియర్ కాలేజీలలో 2 నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఉచితంగా నులిపురుగుల నివారణ కొరకు .ఆల్బెండాజోల్ 400ఎమ్ల టాబ్లెట్లు పంపిణీ చేస్తున్నట్లు, పర్చూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు పృథ్వీరాజ్ తెలిపారు .తొలుత స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించి గోడ పత్రికను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బ్రహ్మయ్య ,డాక్టర్ పృథ్వీరాజ్., ఎంపీహెచ్. తాల్లూరి సుధాకర్, ఈవోస్ సత్యనారాయణ ,సిడిపిఓ సుభద్ర ఇతర శాఖ అధికారులు పాల్గొన్నారు.

## మండల స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేయాలి

సూర్యప్రతినిధి, బాపట్ల




మండల స్థాయి అధికారులు అందరూ సమిష్టిగా పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని పి జి ఆర్ ఎస్ హాల్ నందు జిల్లా స్థాయి అధికారులతో, మండల స్థాయి అధికారుల తో, పి జి ఆర్ ఎస్ ప్రజా సానుకూలత ఫారం 6,7, 8, యూనిఫైడ్ సర్వే, రీసర్వే, వంటి వివిధ అంశాలకు సంబంధించి వివిధ శాఖల మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పి జి ఆర్ ఎస్, ప్రజా సానుకూలత, ఫారం 6,7, 8,యూనిఫైడ్ సర్వే, రీసర్వే, పింఛన్లు పంపిణీ,ఇంటింటి నుండి చెత్త సేకరణ వంటి అంశాలకు సంబంధించి రాష్ట్ర స్థాయిలో బాపట్ల జిల్లా నెం.వన్‌లో ఉండేలా మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది అందరూ సమన్వయంతో పని చేయాలన్నారు. అన్నింటిలో మొదటి స్థానంలో ఉన్న 5 మండలాలకు సంబంధించిన అధికారులను ఆదర్శంగా తీసుకొని చిట్టచివరిగా ఉన్న ఐదు మండల స్థాయి అధికారులు పనిచేయాలన్నారు.

## అన్న కాంటీన్‌ను పర్యవేక్షించిన మించాల సాంబశివరావు



చీరాల, మేజర్‌న్యూస్: చీరాల మున్సిపాలిటీ పరిధిలోని అన్న కాంటీన్‌ను సోమవారం మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు ఆకస్మికంగా పర్యవేక్షించారు. ప్రజలకు అందుతున్న ఆహార సేవల నాణ్యత, నిర్వహణ విధానం, పరిశుభ్రత వంటి అంశాలను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కాంటీన్‌లో అందిస్తున్న ఆహారం నాణ్యత, వంటశాల పరిశుభ్రత, తాగునీటి సదుపాయం, భోజనం పంపిణీ విధానం, నిర్వహణ రికార్డులు, సిబ్బంది పనితీరు వంటి విషయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అక్కడ భోజనం చేస్తున్న ప్రజలతో మాట్లాడి వారి అభిప్రాయాలు, సమస్యలు, సూచనలు తెలుసుకున్నారు. సేవలను మరింత మెరుగుపరచేందుకు అవసరమైన సూచనలు సిబ్బందికి అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మించాల సాంబశివరావు మాట్లాడుతూ ప్రజలకు తక్కువ ధరకే నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించడం అన్న కాంటీన్ ముఖ్య లక్ష్యమని తెలిపారు.

## అమ్మవారిని దర్శించుకున్న వరికుంట్ల అనిల్ దంపతులు



పొదిలి, మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ నిర్మమహేశ్వర స్వామి రథోత్సవం సోమవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకల్లో భాగంగా రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ నాయకులు వరికుంట్ల అనిల్, సురేఖ దంపతులు పాల్గొని రథంపై ఉన్న స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదిదంపతుల ఆశీస్సులు అందుకున్న అనంతరం వారు మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వ హయాంలో నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లా, స్థానిక ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి నాయకత్వంలో అభివృద్ధిలో దూసుకుపోవాలని వారు ఆకాంక్షించారు. జిల్లా ప్రజలందరికీ మెరుగైన సౌకర్యాలు అందాలని, స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని పండు అనిల్ దంపతులు ప్రార్థించారు. ప్రకృతి కరుణించి, పాడిపంటలతో రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు.

## వైభవంగా శివపార్వతుల కల్యాణ మహోత్సవం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మన్నేటికోటలోని శ్రీ అమరలింగేశ్వర స్వామి ఆలయంలో శ్రీ శివ పార్వతుల కళ్యాణం సోమవారం వైభోగంగా జరిగింది. మన్నేటికోటతోపాటు ఉలవపాడు, ఆత్మకూరు గ్రామాలకు చెందిన వందలాది మంది భక్తులు ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఏటేటా మహాశివరాత్రి మరునాడు ఈ ఆల యంలో కళ్యాణ మహోత్సవం నిర్వహించటం ఆనవాయితీ. ఉలవపాడులోని నీలకంతేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం కళ్యాణ మహొూత్సవం జరుగును. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వీరగంధం సత్యనారాయణ, కమిటీ సభ్యులు, ఆలయ కార్య నిర్వహణాధికారి వి.రంగరాజు పాల్గొన్నారు.



## సీఎం సహాయనిధి చెక్కు అందజేత

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు మండలం హనుమోజిపాలెం గ్రామానికి చెందిన గోగులముడి వీరకుమారి కు అత్యవసర చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఎల్ఓసి ద్వారా రూ 1,53,023 చెక్కును లబ్ధిదారులకు ఏలూరి క్యాంపు కార్యాలయం ప్రతినిధులు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు కృతజ్ఞతలు తెలిపారు.



## పిజిఆర్‌ఎస్‌కు ఒక దరఖాస్తు

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: చిన్నగంజాం మండల రెవెన్యూ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే రెవెన్యూ క్లినిక్ కు ఒక దరఖాస్తు అందినట్లు తహసిల్దార్ జీవిగుంటప్రభాకరరావు తెలిపారు. కడవకుదురు గ్రామానికి చెందిన జిట్టివరప్రసాద్ సర్వే కొరకు ఒక అర్జీ ఇచ్చినట్లు తహసిల్దార్ తెలిపారు. ఈ అర్జీ పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత సిబ్బందిని ఆదేశించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె.ధనలక్ష్మి,అన్నిశాఖల మండలస్థాయి అధికారులు, రెవిన్యూ కార్యాలయ సిబ్బంది,అర్జీదారులు పాల్గొన్నారు.



## ట్రై సైకిల్స్, డస్ట్ బిన్లు పంపిణీ

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో ట్రై సైకిల్స్, డస్ట్ బిన్ల పంపిణీ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని పచ్చ జెండా ఊపి ట్రై సైకిల్స్, డస్ట్ బిన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, స్వచ్ఛ ఆంధ్ర లక్ష్య సాధనలో ప్రజల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని తెలిపారు. మన గిద్దలూరు మండలానికి 35 రిక్షాలు, గ్రీన్ అంబాసిడరెస్ అయిన మీరు మీకు నిర్దేశించిన లక్ష్యం ప్రకారం ప్రతి ఒక్కరూ 250 గృహాల నుండి చెత్త సేకరించి పరిశుభ్రంగా ఉంచడంలో మీది ముఖ్య పాత్ర పోషిస్తు న్నారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని గుళ్లపల్లి గ్రామానికి చెందిన కామినేని అచ్చయ్య (34) సోమవారం తాళ్లచెరువు వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. సంఘటన స్థలానికి ఎస్ఐ అనిల్ కుమార్ చేరుకొని కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు పంపారు. స్నేహితులు తెలిపిన వివరాలు ప్రకారం మృతి చెందిన అచ్చయ్య ఉప్పాల సుధాకర్ వీరు ఇరువురు స్నేహితులు. వీరు ఇరువురు మధ్యాహ్నం గోవాడ వెళ్లి తిరిగి సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో తమ ద్విచక్ర వాహనంపై చెరుకుపల్లి వస్తుండగా తాళ్లచెరువు వద్ద చెరుకుపల్లి వైపు నుండి గోవాడ వైపు స్కూటీ పై వెళ్తున్న ఓ వ్యక్తి, వీరి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టాడు. దీంతో ద్విచక్ర వాహనంపై ఉన్న స్నేహితులు ఇద్దరు రోడ్డుపై పడ్డారు వీరిలో కామినేని అచ్చయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. మృతి చెందిన వ్యక్తికి భార్య కుమారుడు ఉన్నారు.

## తౌసిక్ మృతి కేసులో న్యాయం కోరుతూ రాస్తారోకో

### కలెక్టరేట్ ఎదుట ట్రాఫిక్‌కు అంతరాయం




ఒంగోలు క్రైం, మేజర్‌న్యూస్: సింగరాయకొండలోని చైతన్య నవోదయ కోచింగ్ సెంటర్‌లో తమ కుమారుడు తౌసిక్ అనుమానాస్పద మృతికి కారణమైన వారిని తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ బాలుడి తల్లిదండ్రులు సోమవారం ఒంగోలు కలెక్టరేట్ ఎదుట రాస్తారోకో చేపట్టారు. బాలుడి మృతిపై ఇప్పటికీ స్పష్టమైన చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తూ, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు చేపట్టిన రాస్తారోకోతో కలెక్టరేట్ ప్రధాన రహదారిపై సుమారు రెండు గంటల పాటు ట్రాఫిక్ పూర్తిగా స్థంభించింది. భారీ సంఖ్యలో వాహనాలు నిలిచిపోయి ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా కలెక్టరేట్ వంటి కీలక ప్రాంతంలో ఈ స్థాయిలో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడినా, పోలీసుల ఆచూకీ లేకపోవడం విమర్శలకు తావిస్తోంది. కనీసం ట్రాఫిక్‌ను మళ్లించేందుకు సరైన పోలీసు బందోబస్తు లేకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం పరిస్థితి అదుపులోకి వచ్చి ట్రాఫిక్ సాధారణ స్థితికి చేరుకుంది. ఈ ఘటనపై అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# అరవపల్లిలో భక్తులపై లాఠీఛార్జి కలకలం






**జనసేన కార్యకర్తలపై పోలీసుల దాడి**

**ఉద్దేశ్య పూర్వకంగానే దాడి చేశారని అనుమానాలు**

**ఖండించిన జనసేన పట్టణ అధ్యక్షులు మహేష్**

రేపల్లె మేజర్ న్యూస్: మండలంలోని అరవపల్లి గ్రామంలో జరిగిన శ్రీ బాల కోటేశ్వర స్వామి తిరునాళ్ల మహోత్సవం ఉద్రిక్తతకు దారి తీసింది. మహాశివరాత్రి సందర్భంగా ఆలయానికి వస్తున్న భక్తులు, జనసేన కార్యకర్తలపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం తీవ్ర వివాదానికి కారణమైంది. ఉద్దేశపూర్వకంగానే ఈ చర్య జరిగిందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దశాబ్దాలుగా కులమత భేదాలు లేకుండా శాంతియుతంగా జరుగుతున్న ఈ తిరునాళ్లలో వివిధ ప్రభలు, డీజే బాక్స్‌లతో భక్తులు ఆలయానికి చేరుకోవడం ఆనవాయితీగా కొనసాగుతోంది. అయితే ఈసారి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఫ్లెక్సీలు, పాటలతో వస్తున్న జనసేన కార్యకర్తలను పోలీసులు అడ్డుకోవడంతో వాగ్వాదం చోటుచేసుకున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఎటువంటి గొడవలు లేకుండానే భక్తులను నిలిపివేసి, బూతులు తిట్టుతూ లాఠీలతో కొట్టడం జరిగిందని బాధితులు ఆరోపించారు. ఈ ఘటనలో పలువురు భక్తులు గాయపడినట్లు సమాచారం. పోలీసుల దాడి పై స్థానికులు పెద్ద ఎత్తున అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. శాంతియుతంగా వస్తున్న భక్తులపై లాఠీచార్జ్ ఎందుకు చేశారని ప్రశ్నిస్తున్నారు.

**జనసేన ఖండన చర్యలు తీసుకోవాలని డిమాండ్**

జనసేన పార్టీ రేపల్లె పట్టణ అధ్యక్షుడు రాసంశెట్టి మహేష్ పోలీసుల తీరును తీవ్రంగా ఖండించారు. అర్ధరాత్రి సమయంలో కేవలం రెండు ప్రభలు మాత్రమే ఉన్నప్పటికీ, ప్రత్యేకంగా పవన్ కళ్యాణ్ ఫ్లెక్సీ ఉన్న ప్రభను గంటల పాటు నిలిపివేసి అనంతరం ఆకస్మికంగా దాడి చేశారని ఆరోపించారు. ఈ ఘటనను రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ జిల్లా పోలీసు ఉన్నతాధికా రుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ సమావేశంలో దేవగిరి శంకర్, మలిశెట్టి సాయి, బత్తుల మల్లి, యార్లగడ్డ చక్రవర్తి, పరిశా రాజు, లోయ వెంకట శ్రీను, మునిపల్లె లక్ష్మణ్ పాల్గొన్నారు.

## శ్రీశైలం దోర్నాల ఘాట్‌రోడ్డులో ఒరిగిన ఆర్టీసీ బస్సు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: శ్రీశైలం ఘాట్ రోడ్లో ప్రమాదం చోటు చేసుకుంది. శ్రీశైలం నుండి 47 మందితో కర్నూలు వెళుతున్న ఆర్టీసీ బస్సు ఎదురు గావచ్చే వెహికల్‌కు సైడ్ ఇచ్చే క్రమంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో అందరూ సురక్షితంగా బయటపడ్డారు. సమాచారం తెలుసుకున్న దోర్నాల ఎస్సై వెంకటరమణ సంఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్ అంతరాయం లేకుండా తమ సిబ్బందితో ఘాటు రోడ్‌లో ట్రాఫిక్ క్లియర్ చేశారు.

## వివోఏలకు జీవనోపాధల యాప్ డౌన్లోడ్

పంగులూరు, మేజర్‌న్యూస్: డ్వాక్రా గ్రూపులలోని ప్రతి గ్రూపు సభ్యురాలు ఏ ఏ పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నారో, ఆ వివరాలు అన్నీ యాప్‌లో నమోదు చేయాలని పంగులూరు మండలం ఏపిఎం కోటేశ్వరావు అన్నారు. సోమవారం స్థానిక వెలుగు కార్యాలయంలో స్వయం సహాయక సంఘ సభ్యుల జీవనోపాదుల సర్వే 2026-2027 గురించి సీసీ క్లస్టర్ పరిధిలోని చందలూరు, ముప్పవరం, పంగులూరు గ్రామాల్లో ఈ - నారి, సిఆర్పి, మరియు వివోఏలకు జీవనోపాదుల సర్వేకి సంబంధించిన శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జీవనోపాదుల సర్వే కి సంబంధించిన యాప్ డౌన్లోడ్ చేశారు. వ్యవసాయం, వ్యవసాయ కూలీ, చిన్న చిన్న వ్యాపారాలు, గేదెలు, గొర్రెలు, మేకల పెంపకం, ప్రైవేటు ఉద్యోగాలు, కూరగాయల వ్యాపారం, పండ్ల వ్యాపారం, మొదలైన వాటిపై జీవనోపాదుల ద్వారా వచ్చే ఆదాయం, ఖర్చులు పోను యాప్ నందు నమోదు చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీసీలు చాట్ల సాల్మన్, చంద్రశేఖర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## అప్పు చెల్లించలేదని కుటుంబంపై దాడి

మార్టూరు, మేజర్‌న్యూస్: తీసుకున్న అప్పు చెల్లించలేదని కుటుంబంపై అప్పు ఇచ్చిన వ్యక్తి దాడి చేసిన ఘటన మండలంలోని నాగరాజుపల్లిలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామం లోని మసీద్ దగ్గర నివాసం ఉండే షేక్ షమీమూన్ దంపతులు అదే గ్రామంలోని గొట్టిపాటి హనుమంత రావు కాలనీలో నివాసం ఉండే షేక్ దరియా వద్ద రూ.20వేలు అప్పుగా తీసుకున్నారు. అది వడ్డీతో రూ.30వేలు కావడంతో తిరిగి చెల్లించమని ఒత్తిడి చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి దరియా తన కుటుంబ సభ్యులతో కలిసి షమీమున్ ఇంటికి వెళ్లి అప్పు చెల్లించలేదని దుర్భాషలాడుతూ కర్రలతో దాడి చేశారు. దాడిలో షమీమున్, అడ్డు వెళ్లిన ఆమె మరిది కరిముల్లా, మరో బాలుడు హుస్సేన్ గాయపడ్డారు. దాడి చేసిన అనంతరం అప్పు ఇచ్చిన షేక్ దరియా మార్టూరు పోలీసుస్టేషన్‌కు వెళ్లి తనపై దాడి జరిగిందంటూ ఫిర్యాదు చేశాడు. గాయపడిన వ్యక్తులు పోలీసుస్టేషన్‌కు చేరుకొని పోలీసులకు జరిగిన విషయం తెలిపారు. దాడి చేసిన వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

# బాలికపై అత్యాచారం

### నిందితుడికి పదేళ్లు జైలుశిక్ష



కారంచేడు మేజర్‌న్యూస్:ఏడు సంవత్సరాల మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడికి పది సంవత్సరాల కఠిన కారాగారశిక్ష రూ. 6వేల జరిమానా విధిస్తూ ఒంగోలు పోక్సో కోర్ట్ న్యాయమూర్తి కే.శైలజ సోమవారం తీర్పు వెల్లడించారు.కారంచేడు మండలం స్వర్ణ గ్రామానికి చెందిన 7 సంవత్సరాల మైనర్ బాలిక 29.09.2020న తల్లిదండ్రులు కూలి పనికి వెళ్లడంతో ఇంట్లో ఒంటరిగా ఆడుకుంటుండగా అదే గ్రామానికి చెందిన నల్లగొర్ల శ్రీనివాసరావు (46) పప్పులు ,చాక్లెట్లు కొనిస్తానని మాయ మాటలు చెప్పి హత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం తల్లిదండ్రులకు విషయం తెలపగా తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కారంచేడు పోలీస్ స్టేషన్ నందు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. జిల్లాఎస్పీ ఉమామహేశ్వర్ స్వీయ పరిశీలనలో నిందితున్ని అరెస్ట్ చేసి కోర్టులో విచారణ అనంతరం నిందితుడికి 10 సంవత్సరాల జైలు శిక్ష 6000 రూపాయల జరిమానా పడింది. కేసు దర్యాప్తు ను వేగవంతంగా నిర్వహించి భౌతిక సాక్షాలను కోర్టుకు సమర్పించి నిందితుడికి జైలు శిక్ష పడేవిధంగా చర్యలు తీసుకున్న పోలీస్ అధికారులకు, ఇంకొల్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ వైవి రమణయ్య ,కారంచేడు ఎస్సై ఖాదర్ భాష, కోర్ట్ కానిస్టేబుల్ వై బాల శంకర్, స్పెషల్ పీపీ గొట్టిపాటి శ్రీనివాసరావు కోర్టు మోనిటరింగ్ సిబ్బందికి జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

**పోయినవి**

గౌతమ్ వెంకట రామాంజనేయులు తండ్రి గోతం వెంకట రంగయ్య (లేట్) హైదరాబాద్ వాసిని. పని నిమిత్తం ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని యర్రగొండ పాలెం నియోజకవర్గ పరిధిలోని దోర్నాల గ్రామానికి వచ్చాను. 2026 ఫిబ్రవరి 13వ తేదీన బైక్ పై వెళుతుండగా బండి కవర్లో ఉన్న నా డిగ్రీ సర్టిఫికేట్ల కవర్ దోర్నాల బస్టాండ్ సమీపంలో ఎక్కడో జారిపోయాయి. ఎవరికైనా నా సర్టిఫికేట్లు దొరికిన ఎడల సెల్ నంబర్లు: 9701213222, 8330907654ను సంప్రదించి తెలియజేయగలరు.

**డాక్కుమెంటు పోయినది**

ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు మండలం, పేర్నమిట్ట గ్రామ వాస్తవ్యుడైన మన్నం రమణారెడ్డి తండ్రి పెద్ద వెంకట సుబ్బారెడ్డి అను నాక్లయింట్ ఇచ్చిన సంజాయిషి మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, మా క్లయింట్ స్వార్జితమైన పేర్నమెట్ట గ్రామ సర్వే నెం. 212/1లోని య. 1-32 సెంట్లు విస్తీర్ణం గల వ్యవసాయ భూమికి సంబంధించిన ఒరిజినల్ రిజిష్టర్ విక్రయ పత్రము డాక్కుమెంటు నెం. 97/1988 సంతనూతలపాడు సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసు ద్వారా చెందబడిన డాక్కుమెంటును తేది. 30-01-2026న సంతనూతలపాడు తహశీల్దారు ఆఫీసుకు సర్వే నిమిత్తం తీసుకొని వెళ్ళి తిరిగి సంతనూతలపాడు బస్టాండుకు వచ్చు దారిలో సదరు ఒరిజినల్ డాక్కుమెంటు పోయినది. దాని కొరకు చుట్టుప్రక్కల ఎంత వెతికిననూ దొరకలేదు. కావున సదరు డాక్కుమెంటు ఎవరికైనను దొరికిన యెడల క్రింది తెలిపిన అడ్రస్సుకు అందజేయగలరు.

షెడ్యూలు : ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు సబ్ రిజిస్ట్రేషన్, సంతనూతలపాడు మండలం, పేర్నమిట్ట గ్రామ సర్వే నెం. 212/1 విస్తీర్ణం య. 1-32 సెంట్లు ఒరిజినల్ డాక్కుమెంటులోని పొలంనకు హద్దులు.
తూర్పు : అనంతకోదండరామస్వామి వారి భూమి, దక్షిణం : కత్తినేని వెంకట సుబ్బారెడ్డి భూమి, పడమర : మచ్చా నారపురెడ్డి భూమి, ఉత్తరం : యడ్ల వెంకట సుబ్బారెడ్డి భూమి

**పరుచూరి బాబి,**
**పెద్దిరెడ్డి వెంకటేష్**
అడ్వకేట్స్, జిల్లా కోర్టు ఎదురు, ఒంగోలు
సెల్ : 9440236279, 8500016242

**డాక్యుమెంట్ పోయినది**

ప్రకాశంజిల్లా, సంతనూతలపాడు మండలం, పేర్నమిట్ట గ్రామ వాస్తవ్యుడైన మన్నం రమణారెడ్డి తండ్రి పెద వెంకట సుబ్బారెడ్డి అను నా క్లయింట్ ఇచ్చిన సంజాయిషీ మేరకు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా... మా క్లయింట్ స్వార్జితమైన పేర్నమిట్ట గ్రామ సర్వే నెం.212/1లోని య.1-32 సెంట్లు విస్తీర్ణం గల వ్యవసాయ భూమికి సంబంధించిన ఒరిజినల్ రిజిష్టర్ విక్రయ పత్రము డాక్యుమెంటు నెం.97/1988 సంతసూతలపాడు సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసు ద్వారా చెందబడిన డాక్యుమెంటును తేది.30-01-2026న సంతనూతలపాడు తహశీల్దారు ఆఫీసుకు సర్వే నిమిత్తం తీసుకొని వెళ్ళి తిరిగి సంతనూతలపాడు బస్టాండుకు వచ్చు దారిలో సదరు ఒరిజినల్ డాక్యుమెంటు పోయినది. దాని కొరకు చుట్టుప్రక్కల ఎంత వెతికిననూ దొరకలేదు. కావున సదరు డాక్యుమెంటు ఎవరికైనను దొరికిన యెడల క్రింది తెలిపిన అడ్రస్సుకు అందజేయగలరు.

షెడ్యూలు
ప్రకాశం జిల్లా, సంతనూలతపాడు సబ్ రిజిస్ట్రేషన్, సంతనూతలపాడు మండలం, పేర్నమిట్ట గ్రామ సర్వే నెం.212/1 విస్తీర్ణం య.1-32 సెంట్లు ఒరిజినల్ డాక్యుమెంటులోని పొలంనకు హద్దులు
తూర్పు - అనంతకోందదరామస్వామి వారి భూమి
దక్షిణం - కత్తినేని వెంకట సుబ్బారెడ్డి భూమి
పడమర - మచ్చా నారపురెడ్డి భూమి
ఉత్తరం - యడ్ల వెంకట సుబ్బారెడ్డి భూమి

**పరుచూరి బాబి,**
**పెద్దిరెడ్డి వెంకటేష్,**
**అడ్వకేట్స్, జిల్లా కోర్టు ఎదురు, ఒంగోలు**
**సెల్ నం : 9440236279, 8500016242**

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల

# రాష్ట్ర బడ్జెట్ భేష్: ఎమ్మెల్యే నరేంద్రవర్మరాజు



బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ భవిష్యత్ కు ఒక బ్లూ ప్రింట్ బడ్జెట్ ఉంది. ఇది గణాంకాల పుస్తకం కాదు. కోట్లాదిమంది ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువచ్చే విజన్ డాక్యుమెంట్- మాటల కోసం కాకుండా ప్రగతి కోసం ఏర్పాటు చేసిన బడ్జెట్ ఇది అని ప్రశంసించారు ఎమ్మెల్యే. సోమవారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. రాష్ట్ర భవిష్యత్కు స్పష్టమైన దశను, దిశను చూపే విధంగా బడ్జెట్ ను ప్రవేశపెట్టడం జరిగింది. 'ప్రజల ఆశలకు, ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్ను కూటమి ప్రభుత్వం రూపొందించడం జరిగింది. ప్రజల జీవితాల్లో నిజమైన మార్పు వచ్చేలా ఈ బడ్జెట్ ఉంది. బడుగు బలహీనవర్గాల అభివృద్ధే లక్ష్యంగా వ్యవసాయం, పారిశ్రామిక, సాగునీటి, విద్య, వైద్యం, టూరిజం, పంచాయతీరాజ్, మహిళా సంక్షేమం రంగాలను బలోపేతం చేసే విధంగా ఈ బడ్జెట్ ను ప్రవేశపెట్టడం జరిగింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ప్రాధాన్యత ఇచ్చింది. అన్ని వర్గాల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా రూ.3,32,205 కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖామంత్రి ని అభినందిస్తున్నాం. రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా ఎన్నడూలేని విధంగా మూలధన వ్యయానికి రూ.53,915 కోట్లు కేటాయించడం అభినందనీయం. . స్పష్టమైన లక్ష్యం ' ప్రతి ఏడాదికి మార్పు వచ్చేలా అన్ని రంగాలలో గణనీయమైన అభివృద్ధి చోటుచేసుకునేలా బలహీనవర్గాల జీవన ప్రమాణాల్లో మార్పు జరిగేలా బడ్జెట్ను రూపొందించడం జరిగింది. విజన్ 2047 లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది. 'ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ వ్యవసాయం, సాగునీటి రంగం, విద్య, వైద్య రంగాలను బలోపేతం చేస్తూ యువతకు ఉపాధినిచ్చే పెట్టుబడులను ఆకర్షిస్తూ బడ్జెట్ రూపొందించించిన ప్రభుత్వాన్ని మరోసారి అభినందిస్తున్నా. ఈ బడ్జెట్ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపేందుకు దోహదపడుతుంది.



## ఇంకొల్లులో ఇదార అప్రఫుల్ బనాత్ ట్రస్టు ప్రారంభం

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ముస్లీం మహిళల ఆధ్యాత్మిక విద్యా బోధన కోసం ఇంకొల్లు ప్రభుత్వాసుపత్రి రోడ్డులో మహిళా వసతి గృహాన్ని తెలంగాణ రాష్ట్రం హైదరాబాదుకు చెందిన ముఫ్తీ అబ్దుల్ రహమాన్ మొహమ్మద్ మియా, ముఫ్తీ అబ్దుల్ మలిక్ అనస్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంకొల్లు పరిసర ప్రాంత ముస్లీం మహిళలకు విద్యతో పాటు, ఆధ్యాత్మిక విద్యను కూడా బోధించేందుకు ఈ ట్రస్టు ఎంతో దోహదపడు తుందన్నారు. పర్చూరు నియోజకవ్గరంలో ఎక్కడా లేని విధంగా ఇంకొల్లులో మొట్టమొదటి సారిగా మహిళల విద్యాభ్యున్నతి కోసం ఈ విద్యా సంస్థ ఎంతో దోహద పడుతుందన్నారు. ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకొని మహిళలు అభివృద్ధి చెందాలని కోరారు. 40 మంది ఉండే విధంగా భవనాన్ని ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమానికి ఒంగోలు ముఫ్తీ అసద్ అధ్యక్షత వహించారు. ప్రారంభ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ షేక్ మహబూబ్‌బాషా, మక్కా మసీదు అధ్యక్షులు షేక్ ఇమాంసా, జామియా మసీదు అధ్యక్ష, కార్యదర్శులు షేక్ ఉస్మాన్, షేక్ మస్తాన్‌వలి, పర్చూరు నియోజకవర్గ ప్రభుత్వ ఖాజీ షేక్ అప్సర్ ముజాహిద్, ట్రస్టు నిర్వాహకులు షేక్ మహ్మద్ రఫి, పఠాన్ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

## టిడ్కో గృహాలను సందర్శించిన ఎమ్మెల్యే ఉగ్ర



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని చాకిరాల సమీపంలో గల టిడ్కో గృహాలను ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సోమవారం సందర్శించారు. గృహాలను పరిశీలించి నాణ్యతా ప్రమాణాలు పాటించి పనులు వేగవంతం చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ 2016 టీడీపి పాలనలో 916 గృహాలను నిర్మాణం చేపట్టి 60 శాతం పైగా పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. 2019 అధికారం లోకి వచ్చిన వైసీపి రాక్షస ప్రభుత్వం అయిదేళ్ళ పాలనలో టిడ్కో గృహాలను పట్టించుకున్న పాపానపోలేదన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. గృహాల లబ్ధిదారులు తమకు కేటాయించిన గృహాలను సందర్శించి నాణ్యతా ప్రమాణాలను పరిశీలించుకోవాలన్నారు. గృహాల లోపల ఏమైనా మార్పులు చేర్పులకు వెసులు బాటు కల్పిస్తామని చెప్పారు. అలాగే పట్టణంలోని కాశిరెడ్డి కాలనీ, కొత్తూరు, దేవాంగ నగర్, శివ నగర్, బీసి కాలనీలలో నిర్మాణంలో ఉన్న డ్రైనేజి నిర్మాణం పనులు పరిశీలించారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ కమీషనర్ పి.శ్రీధర్, పట్టణ టీడీపి అధ్యక్షులు షేక్ ఫిరోజ్, యువత అధ్యక్షులు అచ్చాల రవి, మాజీ ఎంపిపి నంబుల వెంకటేశ్వర్లు, గాయం తిరుపతిరెడ్డి, షేక్ షరీఫ్, ఎస్.విజయభాస్కర్ రెడ్డి, షేక్ రహీమాన్, బుల్లా బాలబాబు, ఎన్.ఆంజినాయుడు, కోటా సురేష్ తదితరులు ఉన్నారు.

## ఎస్‌ఎస్ సి, ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాల్లో బాపట్ల జిల్లా టాప్-1 లో ఉండాలి



సూర్యప్రతినిధి, బాపట్ల

ఎస్ఎస్ సి, ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాల్లో బాపట్ల జిల్లా టాప్-1 లో ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. ఎస్ఎస్ సి, ఇంటర్మీడియట్ పరీక్షలు, ఆధార్ కార్డుల నవీకరణ అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో సోమవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఎస్ఎస్ సి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించడానికి వంద రోజులు, 75 రోజుల ప్రణాళికను పక్కాగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అధికారులు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. విద్యా రంగంలో బాపట్ల టాప్ లో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలల్లోని విద్యార్థుల ఆధార్ నవీకరణ ప్రక్రియ నూరు శాతం పూర్తి చేయాలన్నారు. బాపట్ల మండలంలో 228 మంది విద్యార్థులు డ్రాప్ అవుట్స్ ఉండడంపై ఆరా తీశారు. సచివాలయాల పరిధిలో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే త్వరగా పూర్తిచేయాలని కలెక్టర్ తెలిపారు. కర్లపాలెంలో 60 శాతం తక్కువగా ఉండడం ఏమిటని నిలదీశారు. ఈ సర్వే రెండు రోజుల్లో 85 శాతానికి చేరుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిఇఓ శ్రీనివాస్ సింగ్, ఇంటర్మీడియట్ బోర్డ్ జిల్లా అధికారి జుబేర్, సచివాలయాల ఇన్చార్జి విజయలక్ష్మి, సచివాలయాల కోఆర్డినేటర్ యశ్వంత్, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పరిష్కార వేదికకు 150 అర్జీలు

సూర్యప్రతినిధి, బాపట్ల

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పి జి ఆర్ ఎస్ ) కు వచ్చిన అర్జీదారుల సమస్యలను పరిశీలించి నిర్ణిత గడువులోగా పరిష్కారం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లాలోని వివిధ మండలాల నుంచి సమస్యల అర్జీలు అందజేయడాని వచ్చిన అర్జీదారుల కు జిల్లా కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ హాల్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో ఆవరణలో అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీలు ఏర్పాటుతో అర్జీదారులకు త్రాగునీటి సౌకర్యం కల్పించి వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీల ను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, జాయింట్ కలెక్టర్ భావన స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు వచ్చిన అర్జీదారుల సమస్యలను పరిశీలించి నిర్ణిత గడువులోగా పరిష్కారం చేయాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఎ ఓపెనింగ్ లేకుండా అర్జిదారుడు సంతృప్తి చెందేలా అర్జీలకు పరిష్కారం చూపాలన్నారు.

## ప్రజా ప్రతినిధుల నుంచి వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలి



సూర్యప్రతినిధి, బాపట్ల

మీ శాఖల కు సంబంధించి ప్రజా ప్రతినిధులు నుండి వచ్చిన అర్జీలు పెండింగ్ లేకుండా పరిష్కరం చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ నందు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారులు చెప్పే సమస్యలను వింటూ వారినుంచి అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్, జాయింట్ కలెక్టర్ భావన. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో 5 మంది శాసన సభ్యులు, మంత్రి, యం పి,జిల్లా ఇంచార్జి మంత్రి ద్వారా మీ శాఖల కు సంబందిత అర్జీలు వచ్చి ఉంటే వాటిని వెంటనే పరిశీలించి పరిష్కరం చూపాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మీ శాఖల ద్వారా జరుగుతున్న అభివృద్ధి పనులు పూర్తిస్థాయిలో జరిగినను జరుగుతున్న పనులు,పెండింగ్ లో ఉన్న పనులు వివరాలు,మీ శాఖల ద్వారా ఇంకా ఎలాంటి పనులు చేస్తే ప్రజలు సంతృప్తి చెందుతారు. ఎలాంటి సమస్యలు ఉన్నాయి వంటి వివరాలు వెంటనే సి పి ఓ కు అందజేయాలన్నారు.పర్యాటక శాఖ ద్వారా జరుగుతున్న పనులు వెంటనే పూర్తిస్థాయిలో జరిగితే పర్యాటకలకు ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి యం హెచ్ ఓ,డాక్టర్ ఎస్.విజ యమ్మ సి పి ఓ.ఏ.ఎస్.రాజు, పి డి లు, డ్వామా, డిఆర్డీఏ, మెప్మా, ఐ సి డి ఎస్, గృహ నిర్మాణ సంస్థ, విజ యలక్ష్మి, సింగయ్య, పాల్, రాధమాదవి,వెంకటేశ్వర రావు, మార్క్ ఫేడ్ డి యం.కరుణశ్రీ, డి సి హెచ్ ఎస్.పద్మావతి, డి టి సి. పరందామ రెడ్డి,జి యం.డి ఐ సి.రామకృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయ నిర్మల,డి పి ఓ.యల్. ప్రభాకర్ రావ్,డి ఈఓ.శ్రీని వాస్,బి.సి. గిరిజన సంక్షేమ శాఖల అధికారులు శివలీ లా, అబ్బులు, డి యల్ డి ఓ.విజయలక్ష్మి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో శివపార్వతుల కళ్యాణం

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని శైవాలయాలలో శివపార్వతుల కళ్యాణములను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.భట్టిప్రోలు లో వేంచేసియున్న శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ హేమ విఠలేశ్వర స్వామి వారి 38వ కళ్యాణ మహోత్సవాన్ని ఆదివారం రాత్రి భక్తితో నిర్వహించారు.స్వామి వారి కళ్యాణ పూజలో తంగిరాల శ్రీనివాస్..శ్రీదేవి,కంభంపాటి దుర్గాప్రసాద్.. శాంతి, ముత్తుకూరు శ్రీనివాస కృష్ణ కుమార్..శారద,కోన సత్యనారాయణ..శివ పార్వతి దంపతులు పాల్గొన్నారు.కళ్యాణ క్రతువును, వశిష్టులు చెరుకుపల్లి రామ సుబ్బారావు శర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ప్రధాన అర్చకులు మురికిపూడి దుర్గాప్రసాద్ శర్మ,వంగర చలమయ్య సిద్ధాంతి, రామా రావు, గ్రామస్తులు అల్లం సతీష్,కూరేటి గణపతి, యర్రం శెట్టి సారధి,యర్రంశెట్టి సాంబశివరావు,పురం శ్రీనివాస రావు, పురం అప్పారావు, పురం శివశంకర్, మొలబంటి శివప్రసాద్ తదితరులు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

## డాక్టర్ ఆర్ఎస్ఎస్‌కు జాతీయ పురస్కారం



పామూరు, మేజర్‌న్యూస్: వ్యవసాయ రంగంలో కొత్త మార్గాలు తెరుస్తూ రైతుకు ఉపయోగపడే పర్యావరణ అనుకూల మందులతో గుర్తింపు తెచ్చుకున్న స్వతంత్ర శాస్త్రవేత్త డాక్టర్ ఆర్.ఎస్.ఎస్‌కు 'శ్రీకృష్ణదేవరాయ సేవారత్న' జాతీయ పురస్కారం లభించడం పరిశోధన రంగానికి గర్వకారణంగా నిలిచింది. కడప జిల్లా బ్రహ్మంగారి మఠం సమీపంలోని తోటపల్లి గ్రామం శ్రీ అచలానంద ఆశ్రమం వేదికగా చైర్మన్ అల్లం రంగనాయకులు, అధ్యక్షులు బొల్లు రామ్మోహన్ ఆధ్వర్యంలో రాయల జాతీయ మహాకవి సమ్మేళనంతో పాటు శ్రీకృష్ణదేవరాయ సేవారత్న జాతీయ పురస్కార' ప్రధాన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు.ఈ సదస్సుకు మాజీ రాజ్యసభ సభ్యులు ఎన్. తులసి రెడ్డి, సంస్కృతి స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి ఒంటెరు శ్రీనివాసులు రెడ్డి, అచలానంద ఆశ్రమం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విరజానంద స్వామి, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విశిష్ట అతిథులు, కవులు హాజరయ్యారు. వారి సమక్షంలో స్వతంత్ర శాస్త్రవేత్త డాక్టర్ ఆర్.ఎస్.ఎస్‌కు శ్రీకృష్ణదేవరాయ సేవారత్న జాతీయ పురస్కారాన్ని అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ ఆర్.ఎస్.ఎస్ మాట్లాడుతూ భవిష్యత్తులో దేశీయ గోవుల స్వచ్ఛమైన మూత్రానికి పాలకంటే అధిక ధర లభించే రోజులు వస్తాయన్నారు. ప్రస్తుతం తన పరిశోధనలో భాగంగా దేశీయ గోమూత్రంతో తయారు చేస్తున్న మందులు వ్యవసాయ రంగంలో మంచి ఫలితాలు ఇస్తున్నాయి అని వెల్లడించారు. రాబోయే రోజుల్లో గోమూత్రం ఆధారంగా మరిన్ని వ్యవసాయ, పర్యావరణ అనుకూలమైన మందులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. డాక్టర్ ఆర్.ఎస్.ఎస్ రాసిన చీని, బత్తాయి, నిమ్మ పంటలపై ప్రత్యేక పుస్తకాన్ని వేదికపై ఉన్న ప్రముఖుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. రైతులకు ఉపయోగపడే పరిశోధనను గ్రంథ రూపంలో అందించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

# శోభాయమానంగా శ్రవణా నక్షత్ర శ్రీగిరి గిరిప్రదక్షిణ





ఒంగోలు కల్చరల్, మేజర్‌న్యూస్: శ్రీవారి జన్మ నక్షత్రం శ్రవణా నక్షత్రం పురస్కరించుకొని సోమవారం శ్రీగిరి గిరిప్రదక్షిణ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత శోభాయమానంగా జరిగింది. అడుగడుగునా భక్తుల నీరాజనాలందుకున్న ఇరుదేవేరులతో శ్రీ వేంకటేశ్వరస్వామి శ్రీగిరి పాదపీఠం వద్దగల బాపూజీ గోశాలలో గోపూజ నిర్వహించి శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి ఉత్సవ మూర్తులను సర్వాంగ సుందరంగా తులసి, పుష్పమాలతో అలంకరించిన పల్లకిలో ప్రతిష్ట చేసి భక్తులు తమ భుజస్కందాలపై మోస్తూ గోవింద నామావళి పలికారు. చక్రతాళ్వార్ సెంగోల్, గరుడ, హనుమాన్, శంకు చక్ర త్రిపుండ్రాలను చేపట్టి జిల్లా కోర్టు, గ్రంథాలయం, కేశవస్వామిపేట, భగీరథ మందిరం, వేప అంకమ్మతల్లి మందిరం, సీతా రామపురం, గద్దలగుంట, రాజాపనగల్ రోడ్డు మీదుగా శ్రీగిరి చేరి అఖిలాండకోటి బ్రహ్మండ నాయకుడు శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకు న్నారు. కార్యక్రమంలో శ్రీగిరి గిరిప్రదక్షిణ కమిటీ అధ్యక్షులు రాధా రమణగుప్తా జంధ్యం, కోశాధికారి వలేటి కృష్ణారావు, సహకార్యదర్శి నేరెళ్ల శ్రీనివాసరావు, ధనిశెట్టి రాము నాయుడు పావని దంపతులు, బొల్లినేని ఆంజనేయులు పద్మావతి దంపతులు, దేసు కృష్ణ, బొమ్మిరెడ్డి రాఘవరెడ్డి, గ్రంధి సుధీర్, తీగల సత్యవతి, జగదీశ్వరి, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## గణపవరం శ్రీ గణపేశ్వరస్వామికి మహాశివరాత్రి నిత్య అమృతాభిషేకాలు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని గణపవరం గ్రామం పడమర దిశలో పురాతనంగా నిర్మించిన బ్రహ్మసూత్రం గల శివాలయంలో మహాశివరాత్రికి అమృతాభిషేకాలు ఘనంగా జరిగాయి. వందల సంవత్సరాల క్రితం నిర్మించి బ్రహ్మసూత్రములు గల శివలింగమును పూర్వీకులు ప్రతిష్టించారు. ఈ స్వామికి సాంప్రదాయ బద్ధంగా ప్రదక్షిణలు చేసి వేద పండితులచే మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు చేసిన భక్తులకు కోరిన కోరికలు తీరటం వల్ల సుదూర ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ పూజలు నిర్వహిస్తుంటారు. ఈ మహాశివరాత్రి సందర్భంగా గణపవరం గ్రామానికి చెందిన భక్తుడు తన సొంత నిధులతో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుచేసి స్వామివారికి ప్రత్యేక అలంకరణలు చేసి మహాశివరాత్రి మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు స్వామివారి భక్తి సంకీర్తనమైన కోలాటం చేసి అక్కడికి వచ్చిన అందరినీ అలరింప చేశారు. కాగా స్వామివారిని దర్శించి వచ్చిన భక్తులందరికీ కూడా అన్న ప్రసాద వితరణ చేశారు.

## రామతీర్థంలో శివ కళ్యాణం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: మహాశివరాత్రిని పురస్కరించుకొని సోమవారం రామతీర్థంలో శివకళ్యాణం నిర్వహించారు. వంశ పారంపర్యంగా గూడా వారి కుటుంబం వారు.



ఐతే వారిమధ్య వివాదం కారణంగా శివ కళ్యాణం ఇద్దరు నిర్వహించారు. రామ లింగేశ్వరునికి ఇరు వైపులా ఇద్దరు అమ్మ వారి విగ్రహాలు ఏర్పాటు చేసి పూజారులు ఇరువురిచే కళ్యాణం జరిపించారు. అందువల్ల తాత్కాలికంగా వివాదం సద్దు బాటు అయినది. రామతీర్థం గుడికి వంశపారంపర్యం ధర్మకర్తలు తేలనందున ఇలా జరిగింది. కళ్యాణం ప్రశాంతంగా జరిగేందుకు చీమకుర్తి సీఐ ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ సి.హెచ్. వేణు గోపాల్, దేవస్థాన కార్యనిర్వాణాధికారి డి.రజనీ కుమారి, చక్రవర్తి, భక్తులు భారీ సంఖ్యలో హాజరైనారు.

## నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం ప్రకాశం జిల్లా నూతన కార్యవర్గం ఎంపిక



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని హౌసింగ్ బోర్డు కాలనీలోని నరసం (నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం) కార్యాలయంలో నరసం రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు శ్రీమతి తేళ్ళ అరుణ అధ్యక్షతన నరసం సభ్యుల సాధారణ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో గత ఏడాది జరిగిన కార్యక్రమాల సమీక్షతోపాటు త్వరలో (మార్చి 29న) విజయనగరంలో జరగనున్న నరసం ఉత్తరాంధ్ర మహిళా సదస్సు గురించి చర్చ జరిగింది. ఈ సమావేశంలో ముందుగా నరసం ప్రకాశం జిల్లా శాఖ నూతన కార్యవర్గ సభ్యుల్ని ఎంపిక చేయడం జరిగింది. నరసం ప్రకాశం జిల్లా శాఖ నూతన అధ్యక్షురాలిగా పరాంకుశం కృష్ణవేణిని, ప్రధాన కార్యదర్శిగా శ్రీమతి రామచంద్రుని లక్ష్మీని, కోశాధికారిగా కనమర్లపూడి సావిత్రితో పాటు కొంత మందిని సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈకార్యక్రమంలో నరసం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింహాద్రి జ్యోతిర్మయి, రాష్ట్ర కోశాధికారి బీరం అరుణ, ప్రకాశం జిల్లా గౌరవాధ్యక్షురాలు వి.ఝాన్సీ దుర్గ, జిల్లా ఉపాధ్యక్షురాలు మారేపల్లి సూర్యకుమారి, రాష్ట్ర గౌరవ సలహాదారు డాక్టర్ నూనె అంకమ్మరావు తదితరులు పాల్గొని నూతన కార్యవర్గ సభ్యులకు తమ అభినందనలు తెలియజేశారు.

## నేడు దర్శిలో రథోత్సవం

### రథోత్సవంలో పాల్గొననున్న ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి



దర్శి,మేజర్‌న్యూస్: శివాలయం రథోత్సవం మంగళవారం జరగనుంది. రథోత్సవం కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పాల్గొననున్నారు. ఉదయం 10గంటలకు దర్శి పట్టణంలోని అద్దంకి రోడ్‌లో గల శివాలయందేవస్థానం వద్ద స్వామి వారి రథోత్సవం కార్యక్రమంలో పాల్గొం టారు. దర్శి నియోజకవర్గంలోని టిడిపి, జనసేన, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు, వివిధ హోదాల్లో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ పదవుల్లో ఉన్న టిడిపి నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, దర్శి పట్టణం లోని వార్డ్ కౌన్సిలర్లు, వార్డ్ అధ్యక్షులు, మహిళలు, కూటమి శ్రేణులు పాల్గొనలని పట్టణ టిడిపి అధ్యక్షులు పుల్లలచెరువు చిన్న కోరారు.



## కోలాహలంగా ఎద్దుల బండలాగుడు పోటీలు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కోవిలంపాడు గ్రామంలో మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా సోమవారం రాష్ట్ర స్థాయి ఎద్దుల బండలాగుడు పోటీలు కోలాహలంగా నిర్వహించారు. ఈసందర్భంగా ముందుగా పందెపు బండకు బహుమతుల దాతలు ప్రత్యేక పూజలుచేసి అనంతరం ఎద్దుల బలప్రదర్శన పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన పోటీల్లో ప్రధమబహుమతి దాతలు బోయళ్ల తిరుపతిరెడ్డి, బోయళ్ల శ్రీనివాసులురెడ్డి, బోయళ్ల భాస్కరరెడ్డి అందజేసిన రూ.1,00,116లను ప్రధమ స్థానంలో రాణించిన నంద్యాలజిల్లా చాగలమర్రి గ్రామానికి చెందిన బాపతి కొండారెడ్డి, మార్కాపురం జిల్లా జెసి అగ్రహారంకు చెందిన లక్కు నాగశివశంకర్ ఎద్దులజతకు రెండవ బహుమతిదాత కోవిలంపాడుకు చెందిన షేక్ బడే నాయబ్ రసూల్(చంద్రపూర్, మహారాష్ట్ర)అందజేసిన రూ.75,116లు నంద్యాల జిల్లా జిల్లెళ్ల గ్రామానికి చెందిన గోటికె హెత్విక్ రెడ్డి,గుంటూరు జిల్లా రెడ్డిపాలెంకు చెందిన కాటసాని దివాకర్ ఎద్దుల జతకు,మూడవ బహుమతి దాత అమడసాని బ్రదర్స్ అందజేసిన రూ.50,116లు నంద్యాల జిల్లా బి.ఆత్మకూరుకు చెందిన చాగంటి నాగేశ్వర రావు ఎద్దులజతకు నాలుగవ బహుమతి దాతలు దుగ్గిరెడ్డి వెంకటాద్రి కుటుంబసభ్యులు అందజేసిన 30,116 రూపాయలు నంద్యాల జిల్లా జెసి అగ్రహారంకు చెందిన లక్కు సాయిసాత్విక్ ఎద్దుల జతకు అందజేశారు. ఈ సందర్భంగా కోవిలంపాడు గ్రామానికి చెందిన ముస్లింసోదరులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## తెలుగు జాతి కీర్తిపతాక శ్రీకృష్ణదేవరాయలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: దేశభాషలందు తెలుగు లెస్స అని ఎలుగెత్తి చాటిన మహా తేజో విరాజం శ్రీకృష్ణదేవరాయల స్ఫూర్తితో మనమందరం తెలుగు భాషాభివృద్ధికి పునరంకితం కావాలని సాహితీ లోకం పిలుపునిచ్చింది. స్థానిక సివిఎన్ రీడింగ్ రూమ్ అండ్ క్లబ్ కళా ప్రాంగణంలో శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం ఉదయం తెలుగు వల్లభుని 556వ జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. తొలుత శ్రీకృష్ణదేవరాయల చిత్రపటానికి పలువురు ప్రముఖులు పుష్ప మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సంస్థ అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు మాట్లాడుతూ 500 ఏళ్ల నాడే తెలుగు భాషకు, తెలుగు జాతికి, తెలుగు నేలకు విశిష్టత ఖ్యాతిని కల్పించిన తెలుగు జాతి కీర్తి పతాక రాయలవారిని స్మరించుకోవలసిన బాధ్యత యావత్ తెలుగు జాతిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సివిఎన్ రీడింగ్ రూమ్ కార్యదర్శి కోడూరి రాధాకృష్ణ, నాగినేని నరసింహారావు మెమోరియల్ ఆర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు మిడసల మల్లికార్జునరావు, విశ్రాంత అటవీశాఖ అధికారి గుంటూరు సత్యనారాయణ ఓరుగంటి ప్రసాద్, మద్దులూరి వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి ఉత్సవాల్లో టీడీపీ నేత బడే నాయబ్ రసూల్





సిఎస్‌పురం, మేజర్‌న్యూస్:మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం రాత్రి జరిగిన వివిధ కార్యక్రమాల్లో మండలంలోని కోవిలంపాడు గ్రామానికి చెందిన మండల టిడిపి నాయకులు, పంచాయతీ ప్రముఖులు షేక్ బడేనాయబ్ రసూల్(చంద్రపూర్, మహారాష్ట్ర) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా దేవస్థానంలో స్వామివారికి పూజలు చేసిన నాయబ్ రసూల్ అనంతరం ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన మజ్జిగ పంపిణీ కార్యక్రమం అనంతరం రెడ్ల సంఘం ఆధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సామాజిక సేవల్లో చేయూత ఇస్తున్నందుకు అదేవిధంగా మహాశివరాత్రి సందర్భంగా సోమవారం నిర్వహించిన ఎద్దుల బండలాగుడు పోటీలకు రెండవ బహుమతి 75వేల రూపాయలు అందజేసినేందుకు నిర్వాహకులు బడేనాయబ్ రసూల్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com

PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల

## పాగాలంకరణ చూడటం మోక్షదాయకం

**– ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు**



ఒంగోలు, మేజర్‌న్యూస్: భూకైలాసంగా విరాజిల్లుతున్న శ్రీశైల పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి రోజు లింగోద్భవ సమయంలో జరిగిన పాగాలంకరణ చూడటం మోక్షదాయకం అని ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. శ్రీశైల పుణ్యక్షేత్రంలో జరిగిన శివరాత్రి వేడుకల్లో పాగాలంకరణకు ఆయన వ్యాఖ్యాతగా వ్యవహరించారు. శివలీలలు, శివమహత్యం, శ్రీశైలక్షేత్ర వైశిష్టంపై వ్యాఖ్యానం నిర్వహించినట్లు తెలిపారు. వీరితోపాటు వ్యాఖ్యాతలుగా ప్రముఖ పండితులు మహంతయ్య, హయగ్రీవాచార్యులు వ్యవహరించినట్లు తెలిపారు. పొన్నూరు వేంకట శ్రీనివాసులు శ్రీశైల పుణ్యక్షేత్రంలో వ్యాఖ్యాతగా వ్యవహరించటం పట్ల పలు సాహితీ, ఆధ్యాత్మిక సంస్థల ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

## దశదినకర్మకు హాజరైన వైఎస్ఆర్సిపి నాయకులు



పంగులూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కొండమంజులూరు గ్రామంలో వైయస్ఆర్ సీపీ నాయకులు జంపాని రవిబాబు మాతృమూర్తి జంపాని నాగేంద్రమ్మ పెద్ద కర్మకు అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్, అద్దంకి మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు వైవి భద్రా రెడ్డి హాజరయ్యారు. నాగేంద్రమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం జంపాని రవిబాబును పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైఎస్ఆర్సీపీ ప్రచార కమిటీ జాయింట్ సెక్రటరీ కోయి అంకారావు, రాష్ట్ర వైఎస్ఆర్సీపీ బూత్ కమిటీ జాయింట్ సెక్రటరీ పులికం కోటిరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ రావూరి శ్రీనివాసరావు, మల్లవరం సర్పంచ్ చిలుకూరి వీరయ్య, వెంకన్న బాబు, మందా పురుషోత్తం, వైఎస్ఆర్సీపీ నాయకులు పాల్గొన్నారు.

## కాకతీయ కమ్మ సేవ సమితి అన్నదానం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: శ్రీశైలం వెళ్లే నీలంపాటి అమ్మవారి గుడి పక్కన కాకతీయ కమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శించేందుకు వెళుతున్న యాత్రికులకు శివ స్వాములకు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొని భక్తులకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగాఎరిక్షన్ బాబు మాట్లాడుతూ కాకతీయ కమ్మ సేవా సమితి అందరూ ఐకమక్యముతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన కాకతీయ కమ్మ సేవా సమితి నాయకులకు సభ్యులకు కార్యకర్తలకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్కరూ అన్నదాన కార్యక్రమాన్న సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు, ఎర్రగొండపాలెం సమితి మాజీ ప్రెసిడెంట్ యోగినాటి కోటయ్యల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దోర్నాల మండలం టిడిపి అధ్యక్షులు షేక్ మాబు, వల్లపనేని కాశయ్య( లాయర్), దొడ్డ శేషాద్రి, ఉన్నం రమణయ్య, బతినేని రమణయ్య, ఎన్.నారాయణ, ఎన్.రవికుమార్, నారాయణ, రావెళ్ల సత్యనారాయణ, కే.వెంకయ్య, వెంకటేశ్వర్లు, కాకతీయ కమ్మ సేవా సమితి నాయకులు, సభ్యులు, కార్యకర్తలు, ప్రజలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ మహమ్మారి వల్ల రెండు నెలల్లో 20మందికి పైగా మృతి

మాచందోలు గ్రామాన్ని కాపాడండి అయ్యా

కలెక్టర్‌ను కలవడానికి వచ్చిన చందోలు గ్రామస్తులు

జల కాలుష్యం, వాయుకలుష్యంతో భయాందోళనకు గురవుతున్న ప్రజానీకం

జల కాలుష్యం వల్ల పంట భూములు కూడా నాశనము అయ్యే పరిస్థితి నెలకొంది

చందోలు గ్రామ ప్రజలు



సూర్య ప్రతినిధి, బాపట్ల: క్యాన్సర్ అనే మహమ్మారి వల్ల గత రెండు నెలల్లో20 మందికి పైగా మృతి చెందటం జరిగిందని మా చందోలు గ్రామాన్ని కాపాడండి అయ్యా అంటూ రామ దండు లాగా సోమవారం కలెక్టర్ ను కలవడానికి వచ్చిన చందోలు గ్రామస్తులు పిజిఆర్ఎస్ నందు వినతి పత్రం అందజేయడానికి వచ్చారు. ఈ సందర్భంగా టిడిపి యువజన నాయకుడు నిజాం మాట్లాడుతూ కాలుష్యం వల్ల ఆరోగ్య సమస్యలతో సతమతం అవుతున్నామని, జల కాలుష్యం, వాయుకలుష్యంతో భయాందోళనకు గురి కావలసిన పరిస్థితి ఏర్పడిందని, జల కాలుష్యం వల్ల పంట భూములు కూడా నాశనము అయ్యే పరిస్థితి నెలకొంది అన్నారు. అంతే కాకుండా చందోలు గ్రామం అనేది బాపట్ల నియోజకవర్గంలో పెద్ద పంచాయితీ. ఇక్కడ సుమారుగా 10వేలు మందికి పైగా ప్రజలు బ్రతుకుతూ జీవనం సాగిస్తున్నారు. అయితే ఇదంతా ఆ రోజుల్లో ఇలా ఉండేవారము అని ఇప్పటి తరానికి చెప్పటానికి మాత్రమే ఇప్పటి పరిస్థితి నెలకొంది. అసలు నేటి బాలలు రేపటి పౌరులు అనే నినాదం ఫలిస్తుందా లేదా అనే అయోమయంలో ప్రతి ఒక్కరు ఉన్నారు. గ్రామం లో కాలుష్యం వల్ల గ్రామం నుండి దూర ప్రాంతాలకు వెళ్లి జీవనం సాగించే దుస్థితి చందోలు గ్రామానికి పట్టింది అంటే అతిశయోక్తి కాదు. ఇంత జరుగుతున్నా గ్రామం పై మమకారం తో ప్రజలు ఇక్కడే జీవించాలి అనే సంకల్పంతో ఎంత మంది అధికారులకు చెప్పనా ఫలితం శూన్యంగా ఉంది. అంటే కాలుష్యం సృష్టించి తమ జేబులు నింపుకోవటంకోసం పేదల కడుపు కొడుతూ ప్రజల జీవితాలు చింపుతున్నారు అనేది బహిరంగ రహస్యం. అసలు ఇలాంటి కాలుష్యం కి కారణం అయిన అనేక పరిశ్రమలు ప్రజల జీవనం కోసం మూసిన సందర్భాలు కూడా అనేకం ఉన్నాయి. వాటిని పరిగణనలోకి తీసుకొని, ప్రజల భావాలను కూడా గమనించి కాలుష్యం లేకుండా చేయాలి అని చందోలు గ్రామ ప్రజల కోరిక. ఈ గ్రామం అనేది అటు ఆధ్యాత్మిక వనరుగా ఎన్నో ప్రదేశాల నుండి భక్తులు ఇక్కడికి వస్తుంటారు. అంతే కాకుండా ఉన్నత స్థానంలో ఉన్న అధికారులు, నాయకులు కూడా గ్రామ దేవత అయిన భగళాముఖి అమ్మవారి దర్శనం కోసం, లింగోద్భవస్వామి, చెన్నకేశవ స్వామి దర్శనం కోసం వస్తూ ఉంటారు. ఇలా పర్యాటక రంగంలో కూడా అగ్రగామిగా ఉన్న గ్రామ పరిస్థితి ఇలా దుర్భరంగా ఉండటం వల్ల దూర ప్రాంత ప్రజల జీవనంలో కూడ ఇబ్బంది పరిస్థితి నెలకొనే అవకా శం ఉంది. అంతే కాకుండా సుమారుగా 2500 ఎకరాల భూమి వ్యవసాయాదారిత ప్రజలు ఇక్కడ ఉన్నారు. పంట కోసం నీరు పెడితే పంట నాశనం అయ్యే పరిస్థితి ఇక్కడ ఉంది అని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇక్కడ కులాలకు, మతాలకు సంబంధం లేకుండా దైవ సేవలో అందరూ కూడా నిమగ్నం అవుతారు.గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మూడోవ రోజుకు చేరిన మెగా క్యాంప్

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి సందర్భంగా ఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 3వ రోజు కూడా మెగా మెడికల్ క్యాంపు. నిర్వహించడం చాలా సంతోషం అన్నారు. మెడికల్ క్యాంపును సందర్శించి, సేవలను ప్రశంసించిన ట్రాన్స్ కో ఈఈ నాగేశ్వరరావు.

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీశైలం శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి దర్శనార్థం ఎన్నో కిలోమీటర్లు పాదయాత్రగా ప్రయాణిస్తున్న శివభక్తుల ఆరోగ్య పరిరక్షణ కోసం



లీఫార్మా, ఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పెద్ద దోర్నాలలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా మెడికల్ క్యాంపు సోమవారానికి మూడవ రోజుకు చేరుకుంది. ఈ క్యాంపు విజయవంతంగా కొనగటుండడం విశేషం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సేవాస్ఫూర్తితో, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ నాయకత్వంలో ఈ మెడికల్ క్యాంప్ జరుగుతున్న విషయం తెలిసిందే. శ్రీశైలం వెళ్లి స్వామివారిని దర్శించుకుని తిరుగు ప్రయాణంలో ఉన్న శివభక్తులు ఈ మెడికల్ క్యాంపు ద్వారా వైద్య సేవలను పొందుతున్నారు. ఈ సందర్భంగా మార్కాపురం ఏపీ ట్రాన్స్‌కో ఈఈ నాగేశ్వరరావు మెడికల్ క్యాంపును సందర్శించి భక్తులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు.

శివభక్తుల ఆరోగ్య రక్షణ కోసం ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సేవా కార్యక్రమాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తంగిరాల అశోక్‌రెడ్డి, పిఏసిసి ఛైర్మన్ బట్టు సుధాకర్‌రెడ్డి, గంటా రమణారెడ్డి, ట్రస్ట్ సభ్యులు, కొప్పుల వెంకట సుబ్బారెడ్డి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు సేవా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం విగ్రహం ఏర్పాటు చేయాలని వినతి

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల మున్సిపల్ కార్యాలయం వద్ద దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జిలాని ఆధ్వర్యంలో వినతి కార్యక్రమం నిర్వహించారు. చీరాల పట్టణంలో భారతరత్న, మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా, అణు శాస్త్రవేత్త డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ మున్సిపల్ ఛైర్మన్ మించాల సాంబశివరావు కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యువతకు ఆదర్శప్రాయమైన మహనీయుడు డాక్టర్ అబ్దుల్ కలాం స్ఫూర్తిని ప్రజల్లో పెంపొందించేందుకు చీరాల పట్టణంలో ఆయన విగ్రహం ఏర్పాటు చేయడం అవసరమని తెలిపారు. ప్రజల అభిలాషను పరిగణనలోకి తీసుకుని మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పశువైద్యుడి నియామకం కోరుతూ కలెక్టర్‌కు అర్జీ

చీరాల, మేజర్‌న్యూస్: బాపట్ల కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో చీరాల మండలం గవినివారిపాలెం పంచాయతీలో పశువైద్యుడు 18 నెలలుగా లేకపోవడంపై అర్జీ సమర్పించారు.గవినివారిపాలెం పశువైద్యఆసుపత్రి పరిధిలో బుర్లవారిపాలెం, పిట్టువారిపాలెం,దేవినూతల, కావూరివారిపాలెం గ్రామాలు ఉన్నాయని తెలిపారు. ఈ గ్రామాల్లో పశువులు, గొర్రెలు కలిపి శాఖ లెక్కల ప్రకారం సుమారు 27 వేల వరకు ఉన్నప్పటికీ, ఇక్కడ శాశ్వత పశువైద్యుడు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు.ఇన్‌చార్జి డాక్టర్ ఎప్పుడు వస్తారు, ఎప్పుడు వెళ్తారో స్పష్టత లేకపోవడంతో కాంపౌండర్లే సేవలు అందిస్తున్నారని, దీంతో పశువులకు సరైన వైద్యం అందడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై పలుమార్లు అధికారులకు తెలియజేసినా పరిష్కారం కాలేదనికలెక్టర్‌కు అర్జీ రూపంలో వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు.

## అందరి సహకారంతో విజయవంతం

**మొదటి పేజీ తరువాయి** అధికార యంత్రాంగానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సోమవారం ఒంగోలులోని సరోవర్ హోటల్ పక్కన దామచర్ల సత్య క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. అతి తక్కువ సమయంలో బీచ్ ఫెస్టివల్‌కు శ్రీకారం చుట్టి విజయవంతం చేసుకోగలిగా మని తెలిపారు. ప్రధానంగా జిల్లా మంత్రి స్వామి, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ నూకసాని



బాలాజీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలి పారు. అదే విధంగా జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, ఎస్పీ హర్షవర్ధన్‌రాజులతో పాటు అధికార యంత్రాంగం, జిల్లా పోలీసు వ్యవస్థకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్రం మొత్తం పాకల వైపు చూసిందన్నారు. అతి తక్కువ సమయంలోనే పాకల సముద్ర తీరంలో అన్నీ వసతులు ఏర్పాటు చేశామని, తీరానికి వచ్చే ప్రజలు, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పర్యవేక్షించినట్టు వెల్లడించారు. మారిటైం బోర్డు, పర్యా టక శాఖల ద్వారా ఫెస్టివల్‌కు నిధులు హెచ్చించినట్లు పేర్కొన్నారు. ఉమ్మడి ప్రకాశం ప్రజాప్రతినిధులు ఐక్యతకు ఈ బీచ్ ఫెస్టివల్ నిదర్శనంగా నిచిలిం దన్నారు. ఎన్ని సమస్యలు ఉన్నా, ఇబ్బందులు ఉన్నా జిల్లా ప్రజాప్రతినిధుల మంతా ఐక్యతగా

# ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలి

- మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు
- మొత్తం : విద్యార్థులు 15944 మంది
- బాలికలు 7967,బాలురు 7977
- పరీక్ష కేంద్రాలు 82
- ఫ్లైయింగ్ స్క్వాడ్ 6




సూర్యప్రతినిధి బాపట్ల

మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు నిర్వహించే జిల్లాలో నిర్వంచే 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ భావన తెలిపారు. సోమవారం స్థానిక జిల్లా కలెక్టరేట్లోని పి జి ఆర్ ఎస్ హాల్ నందు జిల్లాలో మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు నిర్వహించనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహణపై జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 16 నుండి ఏప్రిల్ 1 వరకు జిల్లాలో నిర్వహించే 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో ఎలాంటి చిన్న పొరపాటు జరగకుండా విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసే విదంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. 10 వ తరగతి పరీక్షలు నిర్వహించే పరీక్ష కేంద్రాలను తహశీల్దార్లు, ఆర్డీఓలు,డి ఈఓ, ఎంఈఓలు ముందుగా పరీక్ష కేంద్రాలను పరిశీలించి అక్కడ ఏమైనా సమస్యలు ఉంటే పరీక్షలు నిర్వహించే రోజు నాటికి విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల మౌలిక సదుపాయాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. విద్యార్థులు 9 గంటల కల్లా పరీక్ష కేంద్రానికి విద్యార్థులు చేరుకోవాలని,సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్ష కేంద్రంలోనికి అనుమతి లేదని తెలిపారు. విద్యార్థులు 9 గంటలకల్లా వారి కేటాయించిన పాఠశాలకు చేరుకునే విధంగా ఆర్టీసీ అధికారులు బస్సులు ఏర్పాటు చేయాలని, పరీక్షా కేంద్రాల వద్ద ఓఆర్ఎస్ ఫస్ట్ ఎయిడ్, ఏఎన్ఎం నియమించాలని,పరీక్ష సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, పరీక్షలు అయిన వెంటనే జవాబు పత్రాలను సమీపంలో ఉన్న పోస్ట్ ఆఫీస్ కు అందజేయాలన్నారు. పరీక్షలు జరిగే రోజులలో 144 సెక్షన్ విధించడంతోపాటు ఆ పరిసర ప్రాంతంలో ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. జిల్లాకు వచ్చే ప్రశంస పత్రాలను జాగ్రత్తగా స్ట్రాంగ్ రూములు భద్రపరచాలని, పరీక్ష కేంద్రాలకు ప్రశ్న పాత్రలను బందోబస్తు ద్వారా తీసుకెళ్లాలని వీటికి సంబంధించి సంబంధిత మండల స్థాయి పోలీసు అధికారులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డి ఆర్ ఓ, లవన్న, డీఈఓ శ్రీనివాసులు.డి యం హెచ్ ఓ.డాక్టర్ విజయమ్మ, పోలీసు, విద్యుత్, ఆర్టీసీ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మహాఘని తోట దగ్ధం

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ఉమా మహేశ్వరపురం గ్రామంలో మహా గని తోట దగ్గమైన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. సురేష్‌కు చెందిన మహాగని తోట ప్రమాదవశత్తు నిప్పంటుకొని దగ్ధమైంది. సుమారు లక్ష రూపాయల మేర ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు తెలిపారు. ఫైర్ ఇంజన్ వచ్చి మంటలను అదుపు చేసింది.

## అంకితభావంతో పార్టీకి పనిచేసిన వ్యక్తి రాజేంద్ర ప్రసాద్: ఎమ్మెల్యే



అమృతలూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: మండల కేంద్రవెఅమృతలూరు గ్రామా నికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శరణు రాజేంద్ర ప్రసాద్(73)అనారోగ్యతో సోమవారం మృతి చెందారు.ఆయన మరణ వార్త స్థానికంగా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. పార్టీ అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమైనవని నాయకులు, కార్యకర్తలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు అమృతలూరు గ్రామానికి చేరుకొని శరణు రాజేంద్ర ప్రసాద్ పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి,వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,శరణు రాజేంద్ర ప్రసాద్ పార్టీకి అంకితభావంతో సేవలందించిన నిజాయితీ గల నాయకుడని కొనియాడారు. గ్రామాభివృద్ధి,పార్టీ బలోపేతానికి ఆయన చేసిన కృషి ఎల్లప్పుడూ గుర్తుండిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఆరోగ్య పరిస్థితిపై ఆరా

దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని రామచంద్రపురం గ్రామ సర్పంచ్ అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఆమెను మండల టిడిపి అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. మండలం రామచంద్రపురం గ్రామ సర్పంచ్ కర్ణా సుబ్బులు. అనారోగ్యంతో బాధపడుతూ ఒంగోలులోని అనీష్ కిడ్నీ సెంటర్ హాస్పటల్‌లో చికిత్స పొందుతుండగా సోమవారం హాస్పటల్‌కి వెళ్లి ఆమెని పరామర్శించి యోగక్షేమాలు మారెళ్ళ వెంకటేశ్వర్లు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## అద్దంకిలో కనుల పండువగా రథోత్సవం



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకిలో గంగాపార్వతి సమేత రామలింగేశ్వరస్వామి రథోత్సవం సోమవారం సాయంత్రం కన్నుల పండువగా సాగింది. ఐదేళ్ల తరువాత రథోత్సవం పునః ప్రారంభం కావటంతో భక్తులు పెద్దఎత్తున తరలి వచ్చారు. దారి సమస్య కారణంగా రహదారికి ఇరువైపులా ఉన్న డాబా ఇళ్లపై నుంచి వీక్షించారు. అన్ని సామాజిక వర్గాల ప్రజలు ఈ రథోత్సవంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అద్దంకి సీఐ ఏ సుబ్బరాజు నేతృత్వంలో అద్దంకి, సంతమాగులూరు సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు, కానిస్టేబుళ్లు, మహిళా కానిస్టేబుళ్లు బందోబస్తు నిర్వహించారు. పాత శివాలయం నుంచి వీరభద్రస్వామి ఆలయం వరకు రథోత్సవం సాగింది. స్వామి రథాన్ని మహిళా భక్తులే ఎక్కువగా పాల్గొని స్వయంగా లాగారు. ఆలయ సింగిల్ ట్రస్టీ చిన్ని రామ లింగేశ్వరరావు, రథం ప్రధాన దాత చేవూరి కామేశ్వరరావు కుటుంబసభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. పూజారి కంఠంరాజు శంకరరావు కుటుంబసభ్యులు ఆద్యంతం పర్యవేక్షించారు. రథోత్సవానికి ముందుభాగంలో మహిళల కోలాటం ఆకట్టుకుంది. భక్తిశ్రద్ధలతో కూడిన పాటలకు కోలాట ప్రదర్శన గావించారు. 2016లో ప్రారంభమైన రథోత్సవం 2021లో రథం మరమ్మతుల కారణంగా నిలిచింది. ఐదు సంవత్సరాల తరువాత సోమవారం జరిగిన రథోత్సవం ఉత్సాహంగా సాగింది. దేవాదాయ శాఖ ఈఓ శైలేంద్రకుమార్ హాజరయ్యారు.



## ధన్యవాదాలు తెలిపిన తాండ్ర

బాపట్ల, మేజర్‌న్యూస్: అమలాపురంలో ఏడు జిల్లాల మాజీ సైనికుల సమావేశాన్ని దిగ్విజయంగా నిర్వహించిన కోన సీమ ఎక్స్ సర్వీస్ మెన్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు రాష్ట్ర కమిటీ తరపున ధన్యవాదాలు తెలియజేసిన రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు.

## అర్జీలు పెండింగ్‌లో లేకుండా చూడండి: ఆర్డీవో



ఇంకొల్లు, మేజర్‌న్యూస్: విజ్ఞప్తుల దినోత్సవాన్ని ఆర్డీవో కే చంద్రశేఖర్ నాయుడు ఇంకొల్లు తహసిల్దారు కార్యాలయంలో నిర్వహించారు. అనంతరం వీఆర్వోలకు విఎస్ లకి కార్యాలయం సిబ్బందికి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆక్రమణలపై దృష్టి సారించాలని, దీర్ఘకాలంగా వాటర్ టాక్స్ 15 లక్షలు పైగా బకాయి ఉందని, వెంటనే వసూలు చేయమని సిబ్బందిని ఆదేశించారు. వాటర్ టాక్స్ లో దేవాదాయ ధర్మాదాయ శాఖ కూడా చెల్లించవలసి ఉన్నదని ఆ శాఖకు తెలియజేసి నీటి పన్ను వసూలు చేసే విధంగా సిబ్బంది కృషి చేయాలన్నారు. పిజిఆర్ఎస్ పెండింగ్ సమస్యల పరిష్కారము, సర్టిఫికెట్ల పెండింగ్ క్లియర్ చేయ మని మరియు రీ- సర్వే, మిగులు భూములు డాక్యుమెంట్ క్లియరిం గ్ పలు సమస్యలపై ఆయన సిబ్బందితో చర్చించారు.



## శివపార్వతి కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో శివపార్వతి కళ్యాణ మహోత్సవం సందర్భంగా జరిగిన పవిత్ర కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి తమ ధర్మపత్ని ముత్తుముల పుష్పలీలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద మంత్రాల నడుమ జరిగిన ఈ వేడుకలో భక్తిశ్రద్ధలు ఉట్టిపడగా, ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. ఎమ్మెల్యే దంపతులు ప్రజల శ్రేయస్సు, సుభిక్షం కోసం స్వామివారి ఆశీస్సులు కోరారు.



## బండలాగుడు పోటీలకు ప్రారభించిన ఎమ్మెల్యే

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మార్కాపురం జిల్లా గిద్దలూరు పట్టణంలోనీ శ్రీ పాతాళ నాగేశ్వరస్వామి దేవాలయంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని దేవాలయం ప్రాంగణంలో ఘనంగా నిర్వహించిన బండలాగుడు పోటీలను ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా దేవాలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి ఆలయ కమిటీ సభ్యులు, మండల, పట్టణ నాయకులు భక్తులు ఘన స్వాగతం పలికి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం బండలాగుడు పోటీలను ప్రారంభిస్తూ, గ్రామీణ క్రీడలు, సంప్రదాయాలను పరిరక్షించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. యువత ఇలాంటి సాంప్రదాయ క్రీడల్లో పాల్గొని గ్రామ సంస్కృతిని కొనసాగించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, మండల, పట్టణ నాయకులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

మార్టూరు, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి సందర్భంగా శ్రీ ఘటేశ్వర స్వామి ఆలయంలో రాత్రి లైటింగ్ కాంతులతో కలకల్లాడింది. భారీ సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులకు కమిటీ నిర్వాహకులు ప్రసాదం అందజేశారు. కోలాటం, భరతనాట్యం, ఆడుతూ రాత్రంతా జాగారం నిర్వహించినట్లు ఘటేశ్వర స్వామి దేవస్థాన కమిటీ సభ్యులు తెలిపారు.



## శివాలయం అభివృద్ధికి రూ.50 వేలు విరాళం

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురంలోని మహిమాన్వితమైన అతిపురాతన శివాలయం శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానం అభివృద్ధి పనులకు సిఎస్ పురం పట్టణానికి చెంది బెంగుళూరులో ఉంటున్న తోటతిమ్మయ్య 50వేల రూపాయలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం ఆవరణలో మండల టిడిపి సీనియర్ నాయకులు మన్నేపల్లి శ్రీనివాసులు దేవస్థానం అభివృద్ధి కమిటీ ప్రతినిధులకు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పాములపాటి నరసయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు, గ్రంధి హేమసుందరం, నాయుడు నారాయణ, పాలకొల్లు వెంకటరెడ్డి, రాయిని వెంకటేశ్వర్లు, పోకల మాల్యాద్రి, బోయిన మాలకొండయ్య, పలువురు స్థానికులు పాల్గొన్నారు.



## ఆదిదంపతుల కల్యాణం చూసిన వారిదే భాగ్యం

### కల్యాణంలో పాల్గొన్న దామచర్ల జనార్ధన్ దంపతులు

ఒంగోలుకల్చరల్, మేజర్‌న్యూస్: శివరాత్రికి భక్తుల భక్తిశ్రద్ధల నడుమ జరిగిన అభిషేకంలో పరవశించిన బోళాశంకరుడుకి ప్రీతికరమైన సోమవారం నూతన వరుడిగా ముస్తాబయ్యాడు. ఒంగోలు నగరంలో శివాలయాలలో శివపార్వతుల కల్యాణం ఘనంగా నిర్వహించారు. సంతపేట సాయిబాబా మందిరంలో బ్రహ్మశ్రీ వేద పురోహితులు మఠంపల్లి దక్షిణామూర్తి ఆధ్వర్యంలో జరిగిన కళ్యాణ క్రతువులో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ దంపతులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. కొత్తపట్నం బస్టాండు తూర్పుపాలెం శివాలయంలో, సమతానగర్ సాగర్ కాల్వ దగ్గర వెలసియున్న దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానంలో, మంగమూరు రోడ్డు అచలానంద ఆశ్రమంలో, లాయర్‌పేట సాయిబాబా మందిరంలో నెహ్రూకాలనీ దుర్గా మల్లేశ్వరి దేవస్థానంలో, బాలాజీరావుపేట కనకదుర్గమ్మ దేవస్థానంలో ఉపాలయంగా ఉన్న శివాలయంలో చక్కగా అలంకరించిన వేదికపై స్వామి వరుడుగా శివయ్యను వధువుగా పార్వతి దేవిని కొలువు తీర్చారు. అనంతరం స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు రక్షాబంధనం. వరపూజ, ఎదుర్కోలు, జీలకర్ర బెల్లం, కన్యాదానం, మధుపర్కాలు, పాణిగ్రహణం, మాంగల్యధారణ, తలంబ్రాలు, మంగళవాయిద్యాలు, భక్తుల హర్షధ్వానాల మధ్య వేదమంత్రోచ్చారణతో ఆదిదంపతుల కళ్యాణాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు.

## బిల్‌గేట్స్‌తో సీఎం చర్చ వీక్షించిన కలెక్టర్



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌లు, రాష్ట్ర మంత్రులు, కార్యదర్శులతో కలసి స్వర్ణాంధ్ర – 2047 విజన్‌లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సంజీవని ప్రాజెక్ట్, ఏఐ ఆధారిత వ్యవసాయం, విద్యా, ఆరోగ్య రంగాలలో చేపట్టిన ప్రాజెక్టులపై మైక్రోసాఫ్ట్ సహవ్యవస్థాపకులు, గేట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ బిల్ గేట్స్‌తో కలిసి చర్చించారు. గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్‌తో వారి బృందం ఈ సమావేశంలో పాల్గొనడం జరిగింది. రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు ఈ చర్చలో పాల్గొన్నారు. ప్రాజెక్ట్ సంజీవని అమలుకు గేట్స్ ఫౌండేషన్ ఏఐ సాంకేతిక సహాయం అందించనున్నట్లు గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్ తెలిపారు. జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్‌గా కలెక్టర్ పి.రాజాబాబు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



## పంచాయతీల అభివృద్ధిపై దృష్టి సారించాలి: బాపట్ల కలెక్టర్

సూర్యప్రతినిధి, బాపట్ల

అక్షరాంధ్ర కార్యక్రమాలలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి, పంచాయతీల అభివృద్ధికి శ్రీకారం చుట్టాలని కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ తెలిపారు. అక్షరాంధ్ర, గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీల అభివృద్ధి, డిఆర్‌డిఏ, సాంఘిక సంక్షేమ శాఖ, పంచాయతీల అభివృద్ధిపై జిల్లా, మండల స్థాయి అధికారులతో సోమవారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. వయోజన విద్య ప్రతిరోజు సమర్థంగా కొనసాగించాలని కలెక్టర్ చెప్పారు. ప్రతిరోజు చదువు చెప్పడం, వర్క్ సీట్లు రాయడం, విద్యా బోధనపై వీడియోలు సెండ్ చేయడం విధిగా జరగాలని ఆదేశించారు. 381 సచివాలయాలలో జరిగే అక్షరాంధ్ర కార్యక్రమాలను తప్పనిసరిగా ఏపీఎంలు, ఎంపీడీవోలు తనిఖీలు చేయాలన్నారు. విధులపట్ల నిర్లిప్తత వహించరాదన్నారు. చీరాలలో సక్రమంగా జరగకపోవడం ఏమిటని నిలదీశారు. ఇంటి పన్నులు రూ.38.61 కోట్లు, నీటి పన్నులు రూ.6.03 కోట్లు వసూలు లక్ష్యాలు అధిగమించాలన్నారు. డ్వాక్రా మహిళల ఆర్థికాభివృద్ధికి రూ.762 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు పంపిణీకి అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో ఇన్చార్జి డిఆర్‌ఓ లవన్న, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ అనంతరాజు, డిఆర్డిఏ పిడి బి.సింగయ్య, వయోజనవిద్య జిల్లా కోఆర్డినేటర్, ఎంపీడీవోలు, ఏపీఎంలు, ఇంజినీర్లు పాల్గొన్నారు.

# రథోత్సవం.. మురిసిన భక్తజనం

### అంగరంగ వైభవంగా నిర్మమహేశ్వరస్వామి రథోత్సవం

### రథంపై పురవీధుల్లో విహరించిన ఆదిదంపతులు

### శివనామస్మరణతో మార్మోగిన పొదిలి పట్టణం

### డిఎస్పీ ఆధ్వర్యంలో సిఐ పర్యవేక్షణలో భారీ బందోబస్తు

పొదిలి, మేజర్‌న్యూస్: ఓం.. నమశ్శివాయ, హరహర మహదేవ శంభో అంటూ భక్తుల జయజయ ధ్వానుల మధ్య శ్రీ నిర్మమహేశ్వర స్వామి వారి రథోత్సవం సోమవారం అత్యంత వైభంగా జరిగింది. ఆలయ మాజీ ఛైర్మన్, శాశ్విత ఉభయదాత సామంతపూడి నాగేశ్వరరావు, లలితకుమారి దంపతులను, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి యలమంద, మాదాలవారి పాలెం, ఉప్పలపాడు సొసైటీ అధ్యక్షులు యర్రం రెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఉలవా గోపి, తహసిల్దార్ ఎంవి క్రిష్ణారెడ్డి, సీఐ రాజేష్‌కుమార్, ఎస్‌ఐ రాజేష్‌లను ఆలయ చైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య, ఈవో నర్రా నారాయణరెడ్డిలు మేళతాళాలతో ఉరేగింపుగా ఆలయం వద్దకు తీసుకవచ్చారు. అంతకు ముందుగా ఉభయదాతలను ఊరేగింపుగా దేవాలయం వరకు తోడ్కొనివచ్చారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి నిర్మమహేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం రథం ముందు కుంభం పోసి ప్రత్యేక ఆహ్వానితులు కొబ్బరికాయలు కొట్టి రథోత్సవాన్ని ప్రారంభించారు. రథంపై నగరోత్సాహానికి వచ్చిన నిర్మమహేశ్వరుడికి భక్తులు గుమ్మడికాయలు, కొబ్బరికాయలు సమర్పించి, హారతులిచ్చి మొక్కులు తీర్చుకున్నారు. రాష్ట్ర నలుమూలల నుంచి వేలాదిగా భక్తులు పాల్గొన్నారు. అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించే రథోత్సవ కార్యక్రమంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కనిగిరి డిఎస్పి సాయి ఈశ్వర్ యశ్వంత్ ఆధ్వర్యంలో పొదిలి సీఐ రాజేష్ కుమార్ పర్యవేక్షణలో పొదిలి, పిసిపల్లి,





పామూరు, తర్లుపాడు ఎస్‌ఐలు వి.రాజేష్, కోటయ్య, అనూక్ బ్రహ్మనాయుడులు సిబ్బంది శాంతియుతంగా, విజయవంతంగా జరిగేలా చూశారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కాటూరి పెద్దబాబు, మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్, మండల కన్వీనర్ దోర్నాల అంజిరెడ్డి, పట్టణ కన్వీనర్ ముల్లా ఖుద్దూస్, రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ స్వర్ణ గీత, టిడిపి మాజీ మండల కన్వీనర్ మీగడ ఓబులరెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు రోళ్ళ శ్రీను, సోమిశెట్టి శ్రీదేవి, వెలుగోలు వెంకటేశ్వర్లు, మల్లవరం మాజీ సర్పంచ్ వెంకట్రావు, వాకా సుబ్బారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని బాషా, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామలామల్లి కార్జున, ఆముదాలపల్లి వార్డు సభ్యులు ఎస్.సురేష్, జిల్లా అధికార ప్రతినిధి షేక్ యాసిన్,మండల యువ నాయకులు ఇనిమిరెడ్డి వెంకటరెడ్డి, బిజే పీ రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి బెల్లంకొండ విజయలక్ష్మి,బెల్లంకొండ శ్రీనివాస్, మద్దుల శ్రీనివాసులు, మువ్వల పార్థసారథి గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైకాపా ఇన్చార్జి అన్నా వెంకట రాంబాబు, వైకాపా రాష్ట్ర పంచాయతీ రాజ్ వింగ్ కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి, క్లాస్ వన్ కాంట్రాక్టర్ కల్లం సుబ్బారెడ్డి, ఏఎంసి మాజీ ఛైర్మన్ జి కోటేశ్వరీ శ్రీనివాస్, మాజీ శివాలయం చైర్మన్ ఎక్కలి శేషగిరిరావు, రాష్ట్ర రెడ్డి జేఏసీ డాక్టర్ విభాగం సహాయ కార్యదర్శి యర్రం వెంకటరెడ్డి, మాజీ ఎంపిపి కోవిలకుంట్ల నరశింహారావు, మాజీ జడ్పిటిసి వి.సాయిరాజేశ్వరరావు, కొనకనమిట్ల ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణ యాదవ్, కొనకనమిట్ల మండల వైకాపా కన్వీనర్ మోరా శంకర్ రెడ్డి, మందలపు శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హార్టికల్చర్ హబ్‌గా మార్కాపురం జిల్లా: ఎమ్మెల్యే ఉగ్ర

కనిగిరి, మేజర్‌న్యూస్: నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లా అభివృద్ధికి కూటమి ప్రభుత్వం మొదటి విడతగా 1000 కోట్లు నిధులు రాబోతున్నాయని, తద్వారా జిల్లా అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని కనిగిరి ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక అమరావతి గ్రౌండ్ నందు ఎమ్మెల్యే మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026–27 బడ్జెట్‌లో అన్ని వర్గాలకు ఆమోదయోగ్యంగా ఉండేలా ప్రతి శాఖకు నిధులు కేటాయింపు చేశారన్నారు. మార్కాపురం జిల్లా పండ్ల తోటల పెంపకానికి అనుకూలంగా ఉంటుందని కావలసిన వనరులు చేకూరేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి అవుతుందని చెప్పారు. ఈనెల 24న సీఎం చంద్రబాబు వెలిగొండ ప్రాజెక్టు సందర్శించనున్నారని ప్రాజెక్టు పనులు వేగవంతం చేసి రాబోయే కాలంలో జిల్లాకు నీరు అందించడం జరుగుతుందన్నారు. రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. నడికుడి శ్రీకాళహస్తి రైల్వే మార్గం పనులు కనిగిరి వరకు పూర్తయిందని కనిగిరి టు గుంటూరు, కనిగిరి టు సికింద్రాబాద్ వరకు రైళ్లను నడిపేలా సీఎం చంద్రబాబు రైల్వే అధికారులతో చర్చించడం జరిగిందన్నారు. మరికొద్ది నెలలలోనే కనిగిరి నుంచి రైళ్లు నడవనున్నట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సమావేశంలో పట్టణ టిడిపి అధ్యక్షులు షేక్ ఫిరోజ్, మాజీ ఎంపీపీ నంబుల వెంకటేశ్వర్లు, గాయం తిరుపతిరెడ్డి, ఎస్‌టిఆర్, షేక్ షరీఫ్, రోషన్ సంధాని, గుడిపాటి ఖాదర్, బుల్లా బాలబాబు, చీకటి వెంకటసుబ్బయ్య, పాతూరు నాగ, కోటా సురేష్, చింతలపూడి తిరుపాలు పాల్గొన్నారు.



**త్వరలో కనిగిరికి రైలు నడిపేలా చర్యలు**

**24న వెలిగొండ ప్రాజెక్టును సందర్శించనున్న సీఎం చంద్రబాబు**

**మార్కాపురం జిల్లా అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి: ఎమ్మెల్యే ఉగ్ర**







## సాయి మందిరంలో ఎమ్మెల్యే దామచర్ల దంపతులు విశేష పూజలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని సంతపేట సాయిబాబా దేవస్థానంలో మహాశివరాత్రి మహోత్సవాలు సందర్భంగా పార్వతి పరమేశ్వరుల కల్యాణ మహోత్సవంలో ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం టంగుటూరు గ్రామం నందు అంగాల పరమేశ్వరమ్మ దేవస్థానం నందు మహ శివరాత్రి మహోత్సవాలు సందర్భంగా అమ్మ వారి పూజ కార్యక్రమంలో కుటుంబ సమేతంగా శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ పాల్గొన్నారు. ముందుగా ఆలయ అర్చకులు దామచర్ల దంపతులకు సాదర స్వాగతం పలికారు. దామచర్ల వెంట పార్టీ ముఖ్య నేతలు ఉన్నారు.

# గిట్టుబాటు ధర తీసుకురావడమే మహిళా సమాఖ్య ఉద్దేశం

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర తీసుకురావాలనే ఉద్దేశంతో మహిళా ఉత్పత్తిదారుల సమాఖ్య పనిచేస్తుందని వెలుగు ప్రాజెక్టు డైరెక్టర్ బి.సింగయ్య అన్నారు. సోమవారం చిన్నగంజాం లోని వెలుగు కార్యాలయంలో రైతులకు గోతాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ప్రాజెక్టు డైరెక్టర్ బి. సింగయ్య, చిన్నగంజాం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పొద వీరయ్యలచేతుల మీదుగా రైతులకుగోతాలు పంపిణీ చేశారు. ప్రాజెక్టు డైరెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఉపయోగకరంగా మహిళారైతుఉత్పత్తిదారుల సంఘం పనిచేస్తుందని, దీని ద్వారా రైతులకు గిట్టుబాటు ధర,



వ్యవసాయానికి కావలసిన పరికరాలను అద్దె రూపంలో ఇవ్వటం జరుగుతుందని ఆయన తెలిపారు. గోతాలను మార్కెట్ రేటుకంటే తక్కువరేటుకు ఇవ్వటం జరుగుతుందని 31 రూపాయలు ఉన్న,గోతం ధర 27 రూపాయలకే అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు.దీనిని మండలం లోని రైతులందరూ ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.చిన్నగంజాం మండలంలో అత్యధికంగా శనగ,జొన్న,వరి, రాగివంటి పంటలను పండిస్తున్నారని,వాటికిగిట్టుబాటు ధర తీసుకురావడానికి ఈ సమాఖ్య పనిచేస్తుందని ఆయన తెలిపారు.పొదవీరయ్య మాట్లాడుతూ చిన్నగంజాం మండలంలో ఇలాంటి కార్యక్రమాలను తీసుకొస్తున్న వెలుగుసిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమ ంలోడిపిఎం.రవీంద్ర, ఏపిఎం సుబ్బారావు,సర్పంచ్ ఆత్మారావు, మండల సమాఖ్య అధ్యక్షురాలు ఎం.శారదమ్మ,ఎఫ్ఈఓ అంజనీదేవి, సందుశ్రీను,సత్యం, శ్రీనివాసరావు, సీసీలు,వివోఏలు పాల్గొన్నారు.



## ప్రభుదాస్‌కు వైసీపి నేతలు పరామర్శ

కనిగిరి, మేజర్‌న్యూస్: వైసీపి మున్సిపల్ వింగ్ జిల్లా కార్యదర్శి పలుకూరి భాస్కర్ తండ్రి పలుకూరి ప్రభుదాస్ టకారీపాలెం వద్ద రహదారి ప్రమాదంలో గాయపడి కనిగిరి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, వైసీపీ పార్టీ నాయకులతో కలిసి సోమవారం ప్రభుదాస్ ను పరామర్శించి ప్రమాదానికి గల కారణాలు,ప్రస్తుతశీ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మడతల కస్తూరి రెడ్డి,సూరసాని మోహన్ రెడ్డి, రాచపూడి మాణిక్యరావు, పులి శ్రీనివాసులరెడ్డి,సిరుప గోవర్ధన్ రెడ్డి, డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, యర్రబల్లి దేవరాజ్, షేక్ మీరావాలి, సిగా కృష్ణారావు, కంటూ గురవయ్య, మద్దిశెట్టి భారతి పాల్గొన్నారు.



## అపరిశుభ్రత పారిశుధ్యంపై గ్రీవెన్స్‌లో అర్జీ

వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: మండల కేంద్రం వేమూరులో ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ రోడ్ లో రోడ్ల వెంబడి చెత్త వేస్తూ రోడ్లను అపరిశుభ్రపరుస్తున్నారని వీటి పై చర్యలు తీసుకోవాలని వేమూరుకు చెందిన కన్నెగంటి ఉషా రాణి సోమవారం గ్రీవెన్స్ లో ఎంపీడీవో కు అర్జీ దాఖలు చేశారు.ఇళ్లల్లోని చెత్తను రోడ్లపై వేస్తున్నారని ఇందు మూలంగా రోడ్డులో అపరిశుభ్ర వాతావరణం ఏర్పడి నివాసితులకు ఇబ్బందికరంగా ఉంటుందని అధికారులు దీనిపై స్పందించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో రవికుమార్ పంచాయతీ కార్యదర్శి కి అర్జీని పంపి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



## పేద రోగులకు అన్నదానం

కనిగిరి, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం స్నేహహస్తం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రోగులు, వారి బంధువులు, పేదవారికి ఉచిత భోజన వసతి కల్పించారు.ఈ సంధర్భంగా ట్రస్ట్ కన్వీనర్ సుధీర్ బాబు మాట్లాడుతూ పేదవారికి ఆహారం సమకూర్చడం చాలా ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య శాల సిబ్బంది, స్నేహహస్తం సభ్యులు గౌస్, లక్ష్మణాచారి, కిషోర్ బాబు, మెర్లిన్, కాసిం పీరా, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి అనుమానాస్పద మృతిపై విచారణ జరపాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి పట్టణానికి చెందిన సయ్యద్ అలీ కుమారుడు కౌషిత్ అనే ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థి సింగరాయకొండలోని శ్రీ చైతన్య నవోదయ కోచింగ్ సెంటర్లో చదువుతూ అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందిన ఘటనపై పూర్తి స్థాయి ప్రత్యేక విచారణ జరపాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ షేక్ జిల్లా పోలీసు సూపరింటెండెంట్‌ను సోమవారం లేఖలో పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లా పోలీసు అధికారికి లిఖిత పూర్వకంగా వినతి పత్రం సమర్పించారు. విద్యాసంస్థలో విద్యార్థి మృతి చెందడం అత్యంత దురదృష్టకరమని, సమాజాన్ని కలచివేసే సంఘటన అని పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా పోలీసులపై ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పారదర్శక దర్యాప్తు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక పోలీసు అధికారులతో మాత్రమే కాకుండా, ప్రత్యేక విచారణ నిమిత్తం ప్రత్యేక అధికారులను నియమించి ఘటనపై క్షుణ్ణంగా



దర్యాప్తు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. విచారణలో వాస్తవాలను వెలికి తీసి, సాక్ష్యాధారాలు సేకరించి బాలుడి మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా పోలీసు శాఖ కఠిన చర్యలు చేపట్టి, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ షేక్ తన వినతి పత్రంలో పేర్కొన్నారు.

## మృతులకు నివాళులర్పించిన మాజీ మంత్రి నాగార్జున

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మద్దులూరు, మంగమూరు గ్రామాల్లో మృతి చెందిన వైసీపీ నేతలు జంగాల పెదకోటయ్య, గుండె కోటేశ్వరరావులకు సోమవారం ఆయా గ్రామాల్లో మాజీ మంత్రి సంతనూతలపాడు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త డాక్టర్ మేరుగు



నాగార్జున తదితరులు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షులు దుంపా చెంచిరెడ్డి, ఎంపీపీ బుడంగుంట విజయ, నాగేశ్వరరావు, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు మొలకలపల్లి సీతమ్మ, జడ్పిటిసి దుంపా రమణమ్మ, మద్దులూరు సర్పంచ్ ఎం.శైలజ అమర్నాథ్, ఎంపీటీసీ నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు అబ్బూరి శంకర్రావు, నియోజవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు దమ్మాల శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ. ఎస్ కే.అల్లి సాహెబ్, వైసిపి నాయకులు, పాలపర్తి వెంకారెడ్డి, అబ్బూరి కరుణాకర్, తేళ్ళ సురేష్, తేళ్ళ వీరభద్రయ్య, తదితరులు వారికి నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

## ఘనంగా శ్రీ వడ్డీ పోలేరమ్మ వారోత్సవాలు

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలోని మూడో వార్డులో ఉన్న శ్రీ వడ్డీ పోలేరమ్మ ఆలయంలో వారోత్సవాలు అంగరంగ వైభవంగా సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు చేసి, వేదమంత్రాల నడుమ విశేష పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని



దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుడు విన్నకోట విచ్చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనను సాదరంగా స్వాగతం పలికి పూల మాలతో ఘనంగా సత్కరించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. పూజల అనంతరం ఆయన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తులకు ప్రసాదంగా అన్నదానం ఏర్పాటు చేయడంతో పాల్గొన్న వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు వడ్లమూడి వెంకటేశ్వర్లు పాల్గొని ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు. జనసేన రూరల్ మండలం అధ్యక్షుడు దాసరి ఏసుబాబు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గొట్టిపాటి శ్రీకృష్ణ, పసుపులేటి మహేష్, ఈమని మణిదీప్, విజయరావు నరేష్, కన్నారప ఫణి తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## పశువైద్యుడి నియామకం కోరుతూ కలెక్టర్‌కు అర్జీ

చీరాల, మేజర్‌న్యూస్: బాపట్ల కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో చీరాల మండలం గవినివారిపాలెం పంచాయతీలో పశువైద్యుడు 18 నెలలుగా లేకపోవడంపై అర్జీ సమర్పించారు.గవినివారిపాలెం పశువైద్య ఆసుపత్రి పరిధిలో బుర్లవారిపాలెం, పిట్టువారిపాలెం,దేవినూతల, కావూరివారిపాలెం గ్రామాలు ఉన్నాయని తెలిపారు. ఈ గ్రామాల్లో పశువులు, గొర్రెలు కలిపి శాఖ లెక్కల ప్రకారం సుమారు 27 వేల వరకు ఉన్నప్పటికీ, ఇక్కడ శాశ్వత పశువైద్యుడు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు.ఇన్‌చార్జి డాక్టర్ ఎప్పుడు వస్తారు, ఎప్పుడు వెళ్తారో స్పష్టత లేకపోవడంతో కాంపౌండర్లే సేవలు అందిస్తున్నారని, దీంతో పశువులకు సరైన వైద్యం అందడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై పలుమార్లు అధికారులకు తెలియజేసినా పరిష్కారం కాలేదని, అందువల్ల ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్‌కు అర్జీ రూపంలో వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీరాల వైఎస్సార్ రైతు విభాగ అధ్యక్షుడు కావూరి రమణారెడ్డి, దేవసహాయం, రైతులు పాల్గొన్నారు.



## అబ్దుల్ కలాం విగ్రహం ఏర్పాటు చేయాలని వినతి

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల మున్సిపల్ కార్యాలయం వద్ద దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జిలాని ఆధ్వర్యంలో వినతి కార్యక్రమం నిర్వహించారు. చీరాల పట్టణంలో భారతరత్న, మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా, అణు శాస్త్రవేత్త డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యువతకు ఆదర్శప్రాయమైన మహనీయుడు డాక్టర్ అబ్దుల్ కలాం స్ఫూర్తిని ప్రజల్లో పెంపొందించేందుకు చీరాల పట్టణంలో ఆయన విగ్రహం ఏర్పాటు చేయ డం అవసరమని తెలిపారు. ప్రజల అభిలాషను పరిగణనలోకి తీసుకుని మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమ ంలో దళిత బహుజన పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా

రేపల్లె, మేజర్‌న్యూస్: జనాబ్ మీర్జా అన్వర్ బేగ్ సాహెబ్ ఆధ్వర్యంలో రేపల్లె పరిసర ప్రాంతలో 300 మంది పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా ఆదివారం అందజేశారు. తనకోసం ఇష్టపడేదే తన సాటి సోదరుని కోసం ఇష్టపడనంత వరకు మీలో ఎవరు విశ్వాసులు కాజాలరు.



ప్రజలపై దయజూపని వానిపై దేవుడు కూడా దయజూపడు దైవ ప్రవక్త మహమ్మద్ ప్రబోధించినట్లుగా రేపల్లె పట్టణ ముస్లిం యువత ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా అందిస్తున్నామని కార్యవర్గ సభ్యులు ఆరీఫ్ బేగ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ ఆరిఫా, సాధిక్ బేగ్, భాష, ముస్లిం యువత పాల్గొన్నారు.

## నేడు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

రేపల్లె, మేజర్ న్యూస్: జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సం దర్భంగా నేడు మండలం లోని అన్నీ అంగన్వాడీ ప్రాధమిక, ఉన్నత పాఠశాలలు,. కాలేజీ ల విద్యార్థులకు



అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయుటకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఇంచార్జీ మండల పరిషత్ అభ్యర్థి అధికారి డివి రమేష్ బాబు తెలిపారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గోడ పత్రిక ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రావణ్య, డాక్టర్ తలపసాయి బాబు, డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## శివాలయంలో మహాశివరాత్రి పూజలు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం రాత్రి సిఎస్‌పురం శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవస్థానం అర్చకులు శ్రీకృష్ణశర్మ ఆధ్వర్యంలో కళశారాధన పూజలుచేసి అనంతరం త్రిసూళం, స్వామివారి అమ్మవారి ఫోటోలతో ధ్వజస్తంభం వద్ద పూజలుచేసి అనంతరం దేవస్థానంలో ప్రతిష్టించారు. ఈసందర్భంగా స్వామివారికి పంచామృత అభిషేకం పూజలు చేసి అమ్మవారిని స్వామివారిని పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి కుంకుమార్చన విశేషపూజలు నిర్వహించి తదుపరి మహానైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా మండలంలోని పలుగ్రామాల ప్రజలు స్థానికులు కామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అభివృద్ధి కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



## దివ్యాంగుడికి అవమానం చేశారంటూ పోలీసులపై ఆరోపణలు

వేటపాలెం మేజర్ న్యూస్ : బాపట్ల జిల్లా రేపల్లే పట్టణంలో దివ్యాంగుడిని అవమానించి బెదిరించారంటూ ఇద్దరు పోలీసు కానిస్టేబుళ్లపై దివ్యాంగుల సంఘాలు ఆరోపణలు చేశాయి. బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని సోమవారం రేపల్లే డీఎస్పీ ఆవుల శ్రీనివాసరావును కలిసి వినతిపత్రం సమర్పించారు. నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు షేక్ కాలేషా మాట్లాడుతూ, సీఐ కార్యాలయంలో పనిచేస్తున్న కానిస్టేబుళ్లు వై. సోమశేఖర్ , వి. రవికుమార్ దివ్యాంగుల పట్ల అమర్యాదగా ప్రవర్తించారని ఆరోపించారు. ఒక కేసు విషయమై స్టేషన్‌కు వచ్చిన 89 శాతం వైకల్యం కలిగిన ఎస్.కె. సుభానిని రాజీకి ఒత్తిడి చేసి, ఆయన వైకల్యాన్ని ఎత్తిచూపుతూ బెదిరించారన్నారు. “మేము ఇక్కడే చాలా కాలంగా పనిచేస్తున్నాండ ఇంకో ఐదేళ్లు కూడా ఇక్కడే ఉంటాం” అంటూ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని పేర్కొన్నారు. జాతీయ దివ్యాంగుల హక్కుల చట్టం2016 ప్రకారం దివ్యాంగుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడం నేరమని తెలిపారు. ఈ విషయాన్ని ముందుగానే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా చర్యలు తీసుకోలేదని విమర్శించారు. వెంటనే సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భావపూరి దివ్యాంగుల సేవా సమితి అధ్యక్షుడు గోగన ఆదిశేషు, జిల్లా అధ్యక్షుడు ఇరుపని వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పి. అనిల్ నాయుడు, సోమిశెట్టి రమేష్, బాధితుడి తండ్రి బాషా తదితరులు పాల్గొన్నారు.




## ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల బాపట్ల జాతీయ సేవా పథకం

బాపట్ల, మేజర్‌న్యూస్: డా. ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు జాతీయ సేవా పథకం లో భాగంగా కొత్తపాలెం ,చెరుకూరు గ్రామంలో ఆరో రోజు సోమవారం ఫైనల్ ఇయర్ అభ్యసిస్తున్న వ్యవసాయ ఇంజనీరింగ్ విద్యార్థులుకు ప్రత్యేక శిబిరశీ నిర్వహించడం జరిగింది. కొత్తపాలెం , చెరుకూరు గ్రామాల్లో ఉన్నటువంటి ప్రైమరీ స్కూల్, హై స్కూల్, గ్రామ ప్రధాన కూడళ్లలో చెత్త కుండీలు ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. చెరుకూరు గ్రామ సచివాలయం వద్ద ఆధునిక వ్యవసాయ యంత్ర పరికరాలు, పనిముట్లు ప్రదర్శనగా ఉంచి రైతులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్లు డా. డి విజయ్ కుమార్, డా. ఎన్.అశోక్ కుమార్, బోధన సిబ్బంది కె.వి.స్ కార్తీక్, కె. రాకేష్, కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కె. వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# వేసవిలో ఉపాధి హామీ పథకం పనులను విరివిగా చేపట్టాలి

**సూర్యప్రతినిధి, బాపట్ల**



ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన అభివృద్ధి పనులను అధికారులు వేగంగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. ఉపాధి హామీ పథకం, గృహ నిర్మాణాల పథకాల అమలుపై జిల్లా, మండల స్థాయి అధికారులతో సోమవారం స్థానిక కలెక్టరేట్ నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. వేసవిలో ఉపాధి హామీ పథకం పనులను విరివిగా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. నిరుపేద కుటుంబాలకు వందరోజుల పని దినాలు కల్పించాలన్నారు. ఉపాధి పనులు మార్టూరు, వేటపాలెం మండలాలలో సక్రమంగా జరగకపోవడంపై అధికారులను నిలదీశారు. ఆ మండలాలలో సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారిని ఆదేశించారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాలు, పథకాలను నిరుపేదలకు అందించాలన్నారు. కూలీలను సమకూర్చడంలో కారంచేడు మండలం జిల్లాలో చివరగా ఉండడంపై ఆరా తీశారు. 414 పశువుల షెడ్లు నిర్మించాలని లక్ష్యం కాగా, ఆర్థిక సంవత్సరం ముగి యనున్నప్పటికీ పూర్తి చేయకపోవడం ఏమిటన్నారు. పర్చూరులో పనులు మొదలు కాకపోవడం ఏమిటని ప్రశ్నించారు. గృహ నిర్మాణాలలో 90 రోజులు పని దినాలు ఉపాధి హామీ పథకం కింద పనులు కచ్చితంగా కల్పించాలన్నారు. వేసవి నేపథ్యంలో పనులు వేగంగా చేపట్టాలన్నారు. మొక్కలు నాటడంలో నగరం మండలం వెనుకబాటుపై ప్రశ్నించారు. గృహ నిర్మాణాలలో ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు. యద్దనపూడి మండలంలో 40 గృహాలను ఉగాది నాటికి పూర్తి చేయాలని లక్ష్యాలపై దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు చేరుకునేలా అధికారులు బాధ్యతతో పనిచేయా లన్నారు. పి ఎం ఏ వై పథకంలో పట్టణ ప్రాంతాల లో 61 గృహాల నిర్మాణాలలో పెండింగ్ లో ఉం డడంపై ఆరా తీశారు. 17,307 వ్యక్తిగత మరుగు దొడ్ల నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో డ్వామా పిడి విజయలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ పిడి వెంకటేశ్వరరావు, పశుసంవర్ధక శాఖ జెడి వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## సుస్థిరమైన ఆదాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యం



బల్లికురవ, మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు సుస్థిరమైన ఉపాధి మార్గాలను గుర్తించి,వారిని పారిశ్రామికవేత్తలుగా మలచేందుకు ప్రభుత్వం దృఢ సంకల్పంతో ముందుకు పోతుందని డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ టి.నారాయణ అన్నారు. సోమవారం స్థానిక వెలుగు కార్యాలయంలో జరిగిన మహిళల ఆదాయ వనరుల పెంపు శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి సభ్యురాలు ఇంటి వద్దకు వెళ్లి ప్రస్తుతం వారు చేసుకున్న జీవనోపాధి నుండి ఎంత ఆదాయం పొందుతున్నారు,ఆదాయం మరింతగా పెంపొందించుకునేందుకు వారు ఏం కోరుకుంటున్నారో పూర్తి వివరాలు యాప్ లో నమోదు చేయాలన్నారు. సర్వేలో గుర్తించిన అర్హులైన మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాలిక రూపొందించింది అన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని పేద కుటుంబాలు ఆర్థిక అభివృద్ధి సాధించడం ద్వారా,మహిళా పారిశ్రామిక వేత్తలుగా మారి మరికొందరికి ఆదర్శప్రాయం అవుతారన్నారు. ఈ నెల 18 నుండి ప్రారంభమయ్యే సర్వే నిర్దేశిత సమయంలోపు పూర్తిచేయాలని సిఆర్‌పిలు వివోఏలకు సూచించారు. ఏపీఎం రాజారావు మాట్లాడుతూ దారిద్ర రేఖకు దిగువున ఉన్న మహిళలకు, స్వయం సహాయక సంఘాలలోని సభ్యులు ఈ సర్వే ద్వారా పూర్తిస్థాయిలో లబ్ధి పొందుతారు అన్నారు. ఏపిఎం రాజారావు, మహిళ సమాఖ్య అధ్యక్షురాలు రమాదేవి ఆధ్వర్యంలో నారాయణను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీనివాసరావు, సీసీలు పేరయ్య,డేవిడ్,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఇండో-అమెరికా ఒప్పందాలు రైతాంగానికి చేటు

ఒంగోలు, మేజర్‌న్యూస్: సోమవారం సుందరయ్య భవనం నందు నిర్వహించిన సిపిఎం ప్రకాశం జిల్లా కమిటీ సమావేశం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ పూనాటి ఆంజనేయులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి హాజరైన సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు డి.రమాదేవి మాట్లాడుతూ, రైతులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వంచించారని, దేశ ప్రయోజనాలను కార్పొరేట్ శక్తులు మరియు పరాయి దేశాల చేతుల్లోకి అప్పగించే విధంగా పాలన కొనసాగుతోందని తీవ్రంగా ఆరోపించారు. ఈ అంశం తాత్కాలిక రాజకీయ విమర్శ మాత్రమే కాదని, అన్నదాతల భవిష్యత్తు, భారత వ్యవసాయ రంగ స్వావలంబనకు సంబంధించిన అత్యంత కీలకమైన సమస్య అని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమస్యలను ప్రస్తావిస్తూ సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్.కె.మాబు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు హనీఫ్, జి.వి.కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, చీకటి శ్రీనివాసరావు, ఎం.రమేష్, డి.సోమయ్య జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వైభవంగా నారాయణస్వామి కళ్యాణ, గండదీప, గ్రామోత్సవం









సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీనారాయణ స్వామి దేవస్థానం నందు మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం రాత్రి కల్యాణోత్సవం, గండదీ పోత్సం, పూలహంస వాహనంపై గ్రామోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్బ ంగా సాయంత్రం దేవస్థానంలో ఈఓ శ్రీగిరిరాజ నరసింహబాబు,ధర్మకర్త కె.చినఆదినారాయణ ఆధ్వర్యంలో కల్యాణం ఉభయదాతలు దేవస్థానం అర్చకులు యం.ప్రసాదు శర్మ వేదపండితులు ప్రత్యేక పూజలుచేసి అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన పీఠంపై శ్రీదేవి భూదేవి సమేత శ్రీమహావిష్ణువును ప్రతిష్టించి మేళతాళాలు భక్తుల జయద్వానాల మధ్య ప్రత్యేకంగా పూలతో అలంకరించిన పూలకళ్యాణ మండపం మీద నెలకొల్పి వేదపండితుల మంత్రోచ్ఛారణాల మధ్య అత్యంత వైభవంగా కల్యాణోత్సవం నిర్వహించగా వేలాదిమంది భక్తులు తిలకించారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మహావిష్ణువు శ్రీనారాయణస్వామి వార్లను ట్రాక్టర్ మీద ప్రత్యేకంగా అలంకరించిన హంస పూలవాహనం మీద నాగశేష అలంకరణతో ఏర్పాటు చేసిన పూలవాహనం మీద ప్రతిష్టించారు. అనంతరం మహిళలు భక్తులు ఉదయం నుండి ఉపవాసదీక్షలతో అత్యంత వైభవంగా నిర్వహించే గండదీపోత్సం కోవిలంపాడు మిట్టపాలెం నుండి వేలాదిమంది గండదీపాలు చేతబట్టి గోవిందనామస్మరణతో ఊరేగింపుగా దేవస్థానం వరకు తరలివచ్చి స్వామివారికి సమర్పించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా కనిగిరి డియస్పీ సాయిఈశ్వర్ యశ్వంత్ అధ్వర్యంలో పోలీసులు, అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేసి తగుజాగ్రత్తలు తీసుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం ఆవరణలో గండదీపాలతో అలంకరణ ప్రత్యేక ఆకర్షణ నెలకొన్నది. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీమహావిష్ణువు శ్రీనారాయణస్వామి గ్రామోత్సవం ఉభయదాతలు మిట్టపాలెం గ్రామానికి చెందిన కొమ్మినేని వెంకటరావు శ్రీమతి అన్నపూర్ణ దంపతులు కుటుంబసభ్యులు ప్రత్యేక పూజలుచేసి అనంతరం మిట్టపాలెం కోవిలంపాడు గ్రామాల్లో విద్యుత్ వెలుగులతో బాణసంచా పేలుళ్ళమధ్య మేళతాళాలు తప్పెట్లు సాంస్కృతిక కార్యక్రమాల మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హంస వాహన ఉభయదాతలు కొమ్మినేని వెంకటరావు అన్నపూర్ణ దంపతులను కుటుంబసభ్యులను దేవస్థానం ఈఓ,ధర్మకర్త ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. అదేవిధంగా దేవస్థానం నందు జరిగిన మహాశివ రాత్రి ఉత్సవాలను విజయ వంతంగా నిర్వహించిన కనిగిరి డియస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, సిఐ యం.శ్రీనివాసరావు,ఎస్ఐ వెంకటేశ్వరనాయక్, ఇతర పోలీసులకు, అధికారులకు, దేవస్థానం వారికి ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్లు పలువురు భక్తులు అన్నారు.